www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | శనివారం, అక్టోబర్ 24,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:240 | పేజీలు: 8 | వెల: రూ.5/-

రూ. 240 కోట్ల లాటరీ గెలిచాడు

ఒకే ఒక్క లాటరీ టికెట్ అతని తలరాతను మార్చేసింది. రాత్రికి రాత్రే వందల కోట్లకు అధిపతిని చేసింది. సరిగ్గా ఏడాది క్రితం యూఏఈలో అతిపెద్ద లాటరీ బహుమతి గెలుచుకున్న తెలంగాణకు చెందిన ఐటీ నిపుణుడు అనిల్‌కుమార్ బొల్ల, ఇప్పుడు తన జీవితం ఎలా మారిపోయిందో వివరిస్తున్నాడు. గతేడాది అక్టోబర్ 2025లో యూఏఈ లక్కీ డే డ్రాలో 100 మిలియన్ దిర్హమ్స్ (సుమారు రూ. 240 కోట్లు) గెలుచుకుని సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ డ్రాలో ఏకైక విజేతగా నిలిచిన అనిల్, ఆ భారీ విజయంతో తన జీవితం, ఆశయాలు పూర్తిగా మారిపోయాయని చెబుతున్నాడు. 29 ఏళ్ల అనిల్‌కుమార్, లాటరీ గెలిచిన తర్వాత తన కుటుంబానికే మొదటి ప్రాధాన్యత ఇచ్చాడు. తన తల్లి చిరకాల స్వప్నాన్ని నెరవేరుస్తూ ఆమెకు బంగారు హారం, ఉంగరాలు, గాజులు కొనివ్వగా, ఆనందంతో ఆమె కన్నీళ్లు పెట్టుకుందని గుర్తుచేసుకున్నాడు.

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం పెంచాలి

ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్‌లో ట్రాన్స్‌జెండర్లకు అవకాశం



- నేరాల కట్టడికి దక్షిణాది రాష్ట్రాలు కలిసి పనిచేయాలి: సీఎం రేవంత్
- పోలీసుశాఖలో అనేక సంస్కరణలు తెచ్చాం
- తెలంగాణ పోలీస్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

హైదరాబాద్, అక్టోబర్ 23 (సామాన్యుడి అస్త్రం)


పోలీసుశాఖలో అనేక సంస్కరణలు తెచ్చామని, ప్రాణాలను పణంగా పెట్టి మరీ శాంతి భద్రతలను పోలీసులు రక్షిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి() అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటున్నామని, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో రాష్ట్రంలో నేరాలు తగ్గుముఖం పట్టాయని ఆయన చెప్పారు.దక్షిణాది రాష్ట్రాలు మరింత సమన్వయంతో పనిచేసి నేరాలను మరింతగా అరికట్టాలని, సురక్షిత మైన దక్షిణ భారత్ కోసం మనమంతా కలిసి పనిచేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని ఇంటి గ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో దక్షిణాది రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారుల స మన్వయ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సద స్సు ద్వారా రాష్ట్రాల పోలీసు విభాగాలు, ప్రత్యేక విభాగాల మధ్య మెరుగైన సమన్వయం సాధించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. మంచి సమాజం కోసం పోలీసు శాఖలో సంస్కరణలు అవసరమని.. సమర్థవంతంగా, నైతిక విలువలతో, నిష్పక్షపా తంగా పనిచేసే పోలీసు వ్యవస్థను అందించాలని ప్రజలు కోరుకుంటున్నారని సీఎం వివరించారు. 'హైదరాబాద్ ట్రాఫిక్ నిర్వహణలో వివిధ విభాగాలు పనిచేస్తున్నాయి. ఈ సదస్సు ద్వారా పోలీసు విభాగాల మెరుగైన సమన్వయానికి అవకాశం లభిస్తుంది. దక్షిణాది రాష్ట్రాల పరస్పర సహకారంతో నేరా లు పూర్తిగా అరికట్టడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చు' అని ఆయన తెలిపారు.దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని పోలీస్ అధికారులకు సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల పోలీసు ప్రధాన కార్యాలయాల మధ్య సరిహద్దులు దాటి సమన్వయాన్ని పెంపొందించే పటిష్టమైన వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్నారు.వారి పిల్లలకు దేశంలోని అత్యు త్తమ సైనిక్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేశాం. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బందికి, కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారి వరకు, వారి హోదా, సర్వీసు ఆధారంగా కనీసం రూ.1 కోటి నుంచి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాం.

విపత్తులపై ప్రజలను హెచ్చరించడం ప్రభుత్వ బాధ్యత

- ఆయనో సైంటిస్టులా భావించుకుని బాధ్యతారహితంగా మాట్లాడారని తీవ్ర విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం కరవు సృష్టించిందన్న హరీశ్ రావు వ్యాఖ్యలపై మండిపాటు



నవంబర్ నుంచి చింతలపూడి పనులు



- ఎత్తిపోతల పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశం
- 2028 డిసెంబర్ నాటికి 36 ప్రాధాన్య ప్రాజెక్టులు పూర్తి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ
- నిరంతర కార్యక్రమంగా జలధార-జలహారతి అమలుకు సూచన

అమరాతి, (సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలోని కీలకమైన చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను ఈ ఏడాది నవంబర్ నుంచి తిరిగి ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అవసరమైన పర్యావరణ అనుమతులు ఇప్పటికే ఉన్నందున పనులు వెంటనే మొదలుపెట్టాలని స్పష్టం చేశారు. ఎన్నికల పనులతో రాజకీయంగా తీరిక లేకుండా ఉన్నప్పటికీ, శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై రెండు గంటలకు పైగా సుదీర్ఘ సమీక్ష నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

సీరాకే ప్రమాదంపై హరీశ్ రావు ఫైర్

- గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని సరాక కెమికల్ పరిశ్రమలో గ్యాస్ లీక్ ప్రమాదం
- ఇద్దరు కార్మికుల దుర్మరణం
- సిగాచీ ఘటన నుంచి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదన్న హరీశ్




తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

- సర్వదర్శనానికి 10 నుంచి 12 గంటల సమయం
- నిండిపోయిన 26 కంపార్ట్‌మెంట్లు
- గురువారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.82 కోట్లు



నాలుగో రోజూ నష్టాల్లోనే స్టాక్ మార్కెట్లు

- భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో దెబ్బతిన్న మదుపర్ల సెంటిమెంట్
- 87.65 పాయింట్లు క్షీణించి 22,600 వద్ద స్థిరపడ్డ నిఫ్టీ
- మెటల్, రియల్టీ, ప్రభుత్వ బ్యాంకుల షేర్లలో అమ్మకాల ఒత్తిడి
- - ఐటీ రంగంలో తక్కువ నష్టాలతో కొంత స్థిరత్వం
- నిఫ్టీ షేర్లలో శ్రీరామ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లకు నష్టాలు



హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్..

- హైదరాబాద్‌లో 'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి సన్నాహాలు
- తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గించడమే ప్రధాన లక్ష్యం


హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్‌లో పెరుగుతున్న నీటి అవసరాలు, తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శుద్ధి చేసిన మురుగునీటిని (ట్రీటెడ్ వాటర్) నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాలు, రోడ్ల శుభ్రత వంటి పనులకు అందించేందుకు 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది.



అరబిందో ఫార్మాలో అగ్నిప్రమాదం

- అరబిందో ఫార్మా యూనిట్-15లో చెలరేగిన మంటలు
- షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా



అమరాతి(సామాన్యుడి అస్త్రం)

పరవాడ ఫార్మాసిటీలోని అరబిందో ఫార్మా కంపెనీలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. తెల్లవారుజామున సుమారు 5:30 గంటల సమయంలో యూనిట్-15 ప్రొడక్షన్ బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విధుల్లో ఉన్న కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాద తీవ్రతను గమనించిన సిబ్బంది ప్రాణరక్షణ కోసం వెంటనే పరుగులు తీశారు.

సంగారెడ్డి ఫ్యాక్టరీలో విషాదం

- గ్యాస్ లీకై ఇద్దరి మృతి
- మృతులు సుదర్శన్, బాలాజీగా గుర్తింపు




హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని 'సరాకా' పరిశ్రమలో గ్యాస్ లీకై ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతులను సుదర్శన్, బాలాజీగా గుర్తించారు.

ఏపీలో విస్తారంగా వర్షాలు

- బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరం వైపు పయనం



అమరాతి,((సామాన్యుడి అస్త్రం)


బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం సోమవారం నాటికి తుపానుగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

నవంబర్ నుంచి చింతలపూడి పనులు

ఎత్తిపోతల పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశం

అమరాతి, (సామాన్యుడి అస్త్రం)


రాష్ట్రంలోని కీలకమైన చింతలపూడి ఎత్తిపోతల పథ కం పనులను ఈ ఏడాది నవంబర్ నుంచి తిరిగి ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అవసరమైన పర్యావరణ అనుమతులు ఇప్పటికే ఉన్నందున పనులు వెంటనే మొదలుపెట్టాలని స్పష్టం చేశారు. ఎన్నికల పనులతో రాజకీయంగా తీరిక లేకుండా ఉన్నప్పటికీ, శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై రెండు గంటలకు పైగా సుదీర్ఘ సమీక్ష నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సమీక్షలో రాష్ట్రంలో గుర్తించిన 36 ప్రాధాన్య ప్రా జెక్టుల నిర్మాణాన్ని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. 2028 డి సెంబర్ నాటికి ఈ ప్రాజెక్టులన్నింటినీ అందుబాటులోకి తెచ్చేలా కార్యాచరణ రూపొందించాలని అధి కారులను ఆదేశించారు. ప్రతి ఇంటికీ కుళాయి నీ రు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.పోలవరం ప్రాజెక్టు ని ర్మాణంలో నాణ్యత, సాంకేతిక అంశాల్లో ఎలాంటి రా జీ పడకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు.



విపత్తులపై ప్రజలను హెచ్చరించడం ప్రభుత్వ బాధ్యత

మొదటి పేజి తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కరోనా మహమ్మారి సమయంలో కేసీఆర్ వ్యవహరించిన తీరు బాధ్యతారహితంగా ఉందని, ఆయన మాటలను నమ్మి ప్రజలు ప్రాణాలు కోల్పోయి శ్మశానాల పాలయ్యారని ఆరోపించారు. విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యతను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై రేవంత్ రెడ్డి స్పందిస్తూ, గత ఆరు నెలలుగా కరవు ముప్పు పొంచి ఉందని తమ ప్రభుత్వం అప్రమత్తం చేస్తూనే ఉందని గుర్తుచేశారు. అయితే, కాంగ్రెస్



ప్రభుత్వమే ఈ కరవును సృష్టించిందంటూ మాజీ మంత్రి హరీశ్ రావు వంటి నేతలు వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. విపత్తుల పట్ల తమ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంటే, బీఆర్ఎస్ నేతలు విమర్శలకు దిగడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.ఈ సందర్భంగా కరోనా కాలాన్ని ప్రస్తావిస్తూ కేసీఆర్‌పై ఆయన విరుచుకుపడ్డారు. “2019లో కరోనా వ్యాప్తి సమయంలో కేసీఆర్ తానేదో ఒక శాస్త్రవేత్త అన్నట్టుగా బాధ్యతారహితంగా మాట్లాడారు. ఆయన మాటలను నమ్మిన అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయి శ్మశానాలకు చేరారు” అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. విపత్తుల గురించి ప్రజలను ముందుగానే హెచ్చరించి, వారిని అప్రమత్తం చేయడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు

హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్.. ‘

మొదటి పేజి తరువాయి

కోకాపేటలో గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు పరిశీలన

నిర్మాణాలు, పరిశ్రమలకు శుద్ధి చేసిన నీటిని అందించే యోచన

నీటి నాణ్యత, సరఫరాపై కఠిన నిబంధనలకు అధికారులకు ఆదేశాలు

దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అత్యంత విలువైన తాగునీటిని ఇతర అవసరాలకు వాడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.ఈ ప్రణాళిక అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను సందర్శించి, శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎలా పరీక్షిస్తున్నారు, ఏయే ప్రమాణాలు పాటిస్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలంటే నాణ్యత విషయంలో రాజీ పడరాదని, నిరంతర పర్యవేక్షణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. జలమండలి అధికారులతో పాటు ‘తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి’ (టీజీఎస్‌పీసీబీ) అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నీటి పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.నీటి నాణ్యత పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఎండీ అశోక్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనివల్ల జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నీటి నాణ్యతను నేరుగా పర్యవేక్షించేందుకు వీలవుతుందని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ విధానం వల్ల పర్యవేక్షణలో పారదర్శకత పెరగడమే కాకుండా సరఫరా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని వివరించారు.గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే ప్రక్రియపైనా అశోక్‌రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటిని నింపేందుకు పరిమితులు విధించాలని ఆదేశించారు. ఏ ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారనే వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, పరిమితికి మించి నీరు నింపకుండా ఆటోమేటిక్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్యాంకర్లు నిండిన తర్వాత అదనంగా మిగిలే నీరు వృథా కాకుండా, దాన్ని తిరిగి సమీపంలోని చెరువుకు మళ్లించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు.ఈ గ్రీన్ వాటర్ అనేది తాగునీటికి ప్రత్యామ్నాయం కాదని, కేవలం తాగడానికి అవసరం లేని పనులకు మాత్రమే వినియోగించాలని జలమండలి అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్లపై దుమ్ము నియంత్రణ, పార్కులు, హరితహారం మొక్కల సంరక్షణ వంటి పనులకు ఈ నీటిని ఉపయోగించేలా ప్రజలను, సంస్థలను ప్రోత్సహించనున్నారు. ప్రస్తుతం కోకాపేటలో ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుపై సాంకేతిక పరిశీలన జరుగుతోందని, త్వరలోనే దీని ఏర్పాటు, సరఫరా సామర్థ్యం వంటి పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

నవంబర్ నుంచి చింతలపూడి పనులు

మొదటి పేజి తరువాయి

నిరంతర కార్యక్రమంగా జలధార-జలహారతి అమలుకు సూచన

తుపాను వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు హెచ్చరిక

జలవనరుల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

పోలవరంపై కీలక ఆదేశాలు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత, సాంకేతిక అంశాల్లో ఎలాంటి రాజీ పడకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇప్పటివరకు 90.2 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని, ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్‌లో గ్యాప్-1, గ్యాప్-2 పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు వివరించారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని, కాలువల ద్వారా గరిష్ఠ స్థాయిలో నీటిని తరలించేలా సామర్థ్యం పెంచాలని సీఎం ఆదేశించారు. భద్రాచలం నుంచి విశాఖపట్నం వరకు అంతర్గత జల రవాణాకు అవసరమైన నావిగేషన్ వ్యవస్థను ఈ కాలువల ద్వారా అభివృద్ధి చేయాలని సూచించారు.

జలధార-జలహారతి నిరంతర కార్యక్రమం

భూగర్భ జలాలను పెంచే లక్ష్యంతో చేపట్టిన జలధార-జలహారతిని నిరంతర కార్యక్రమంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి చెరువులు, రిజర్వాయర్లలో నిల్వలను పెంచాలని సూచించారు. అలాగే కాలువలపై సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు.

తుపానుపై అప్రమత్తత

బంగాళాఖాతంలో ఏర్పడనున్న తుపాను కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లు, చెరువులు నింపాలని, విపత్తు నిర్వహణపై సమగ్ర కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

సరాక ప్రమాదంపై హరీశ్ రావు ఫైర్..

మొదటి పేజి తరువాయి

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని సరాక కెమికల్ పరిశ్రమలో జరిగిన గ్యాస్ లీక్ ప్రమాదంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో ఇద్దరు కార్మికులు మరణించడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, భద్రతా ప్రమాణాలను అమలు చేయకపోవడం వల్లే పదేపదే పారిశ్రామిక ప్రమాదాలు జరుగుతున్నాయని హరీశ్ రావు ఆరోపించారు. గతంలో జరిగిన సిగాచీ ప్రమాదం నుంచి ప్రభుత్వం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ఆయన విమర్శించారు. ప్రమాదానికి కారణమైన కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలతో పాటు ఘటనపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.కార్మికుల భద్రతను పట్టించుకోకుండా, ప్రమాదాలు జరిగిన తర్వాతే అధికారులు ఫొటోలకు పోజులివ్వడానికి వస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

వరుసగా నాలుగో రోజూ నష్టాల్లోనే స్టాక్ మార్కెట్లు

మొదటి పేజి తరువాయి

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీయడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ నష్టాల్లో ముగిశాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 125.56 పాయింట్లు నష్టపోయి 73,123.83 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 87.65 పాయింట్లు క్షీణించి 22,600 వద్ద ముగిసింది. అంతర్జాతీయ పరిణామాలపై ఆందోళనలతో మదుపర్లు రిస్క్ తీసుకోవడానికి వెనుకాడారు.మార్కెట్‌లో ప్రధాన సూచీలతో పోలిస్తే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 2.21 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.94 శాతం పడిపోయాయి. నిఫ్టీ షేర్లలో శ్రీరామ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో నిలిచాయి. మెటల్, ఆర్థిక రంగ షేర్ల బలహీనత కూడా సూచీలపై ప్రభావం చూపింది.రంగాల వారీగా చూస్తే మెటల్, రియల్టీ, ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లలో అమ్మకాలు అధికంగా జరిగాయి. నిఫ్టీ మెటల్, నిఫ్టీ



రియల్టీ, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు అత్యధిక నష్టాలు నమోదు చేసిన రంగాల జాబితాలో నిలిచాయి. మరోవైపు ఐటీ షేర్లు కొంత స్థిరత్వాన్ని ప్రదర్శించాయి. ఇతర రంగాల సూచీలతో పోలిస్తే నిఫ్టీ ఐటీ తక్కువ నష్టాలతో ముగిసింది.ఇంట్రాడే కనిష్ఠ స్థాయి నుంచి సూచీ కోలుకోవడం 22,400-22,500 స్థాయిల వద్ద కొనుగోళ్ల మద్దతు ఉన్నట్లు సూచిస్తోందని విశ్లేషకులు పేర్కొన్నారు. అయితే 22,600 వద్ద ముగియడం ఇంకా బలహీన సంకేతమేనని అభిప్రాయపడ్డారు. నిఫ్టీ 22,500 స్థాయిని నిలబెట్టుకుంటే 22,800-22,900 వరకు కోలుకునే అవకాశం ఉందని, ఆ స్థాయిని కోల్పోతే 22,300, 22,200 వరకు పడిపోయే ప్రమాదం ఉందని అంచనా వేశారు. 22,900 పైన నిలకడగా ముగిసినప్పుడే ప్రస్తుత పతనం స్థిరపడుతోందనే సంకేతం లభిస్తుందని తెలిపారు.ముందు రోజుల్లో ద్రవ్యోల్బణ ధోరణులు, వృద్ధి-ధరల పెరుగుదల మధ్య సమతుల్యత సాధించేందుకు ప్రధాన కేంద్ర బ్యాంకులు తీసుకునే నిర్ణయాలు మార్కెట్ల దిశను ప్రభావితం చేయనున్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీల ఆదాయాలపై స్పష్టత, షేర్ల విలువలు ఆకర్షణీయంగా ఉండటం ఆధారంగా ఆయా షేర్లు, రంగాల్లో పెట్టుబడి అవకాశాలు కనిపించవచ్చని తెలిపారు.

సంగారెడ్డి ఫ్యాక్టరీలో విషాదం..



మొదటి పేజి తరువాయి

యాజమాన్య నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపణలు

ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

ఈ దుర్ఘటనతో పారిశ్రామికవాడలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా? లేదా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం, భద్రతా లోపాల కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుల కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

ఏపీలో విస్తారంగా వర్షాలు



మొదటి పేజి తరువాయి

ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరం వైపు పయనం

రాష్ట్రంలో విస్తారంగా భారీ వర్షాల సూచన

మత్స్యకారులు వెంటనే తీరానికి రావాలని హెచ్చరిక

వివరాల్లోకి వెళితే, తూర్పు మధ్య, ఆగ్నేయ బంగాళాఖాతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడినట్లు ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే 24 గంటల్లో, అంటే శనివారానికి వాయుగుండంగా బలపడనుందని ఆయన వివరించారు. ఆ మరుసటి రోజు, అంటే ఆదివారానికి తీవ్ర వాయుగుండంగా మారి, సోమవారం ఉదయానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా రూపాంతరం చెందే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు.తుపానుగా బలపడిన తర్వాత, రాబోయే రెండు రోజుల్లో ఇది ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీరాల వైపు పయనించే సూచనలు ఉన్నాయని ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు, కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ హెచ్చరికల నేపథ్యంలో, ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే సురక్షిత ప్రాంతాలకు, తీరానికి తిరిగి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను కదలికలను అధికారులు నిశితంగా గమనిస్తున్నారని, ప్రజలు కూడా అధికారిక ప్రకటనలను అనుసరిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

అరబిందో ఫార్మాలో అగ్నిప్రమాదం..



మొదటి పేజి తరువాయి


షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా

పరిస్థితిపై హోంమంత్రి అనిత ఆరా, సహాయక చర్యలపై ఆదేశాలు

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపులోకి తీసుకురావడానికి శ్రమించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు, యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేదా రసాయన చర్య కారణంగానే ఈ అగ్నిప్రమాదం సంభవించి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్లో మాట్లాడి ప్రమాద వివరాలను, తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆమె ఆదేశించారు.

తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

మొదటి పేజి తరువాయి



తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. వారాంతం కావడంతో శుక్రవారం తిరుమల గిరులు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి. సర్వదర్శనం కోసం వేచి చూస్తున్న భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయాయి. రద్దీ పెరగడంతో స్వామివారి దర్శనానికి గంటల తరబడి సమయం పడుతోందిటీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం.. సర్వదర్శనం కోసం 26 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 10 నుంచి 12 గంటల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన వారికి 3 నుంచి 5 గంటలు, సర్వదర్శనం టోకెన్లు పొందిన వారికి 5 నుంచి 7 గంటల నిరీక్షణ తప్పడం లేదు.నిన్న (గురువారం) 65,113 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, శ్రీవారి హుండీ కానుకల రూపంలో రూ.3.82 కోట్ల ఆదాయం లభించింది. అదేవిధంగా 3.71 లక్షల లడ్డూలను విక్రయించినట్లు టీటీడీ వెల్లడించింది.

కోర్టు చెప్పి నెలలు గడుస్తున్న సర్వే ఎక్కడ

ఈ జాప్యం ఎవరి మెప్పు కోసం?



◆ ఈ జాప్యం ఎవరి మెప్పు కోసం? ◆ '224' పేరుతో పెరుగుతున్న నిర్మాణాలు.. రెవెన్యూ లెక్క ఏంటి? ◆ కోర్టులో 'సర్కారీ భూమి' అంటున్న రెవెన్యూ.. క్షేత్రంలో మాత్రం సర్వేకు వెనుకడుగు ◆ ముప్పై ఏళ్లుగా వివాదంలో ఉన్న భూమికి నిర్మాణ అనుమతులు ఎలా వచ్చాయి? ◆ మదీనగూడ 224 ఎక్కడ ముగుస్తుంది?.. మియాపూర్ 69/1 ఎక్కడ మొదలవుతుంది?

సామాన్యుడి అస్త్రం / సైబరాబాద్ క్రైమ్ బ్యూరో :

మియాపూర్ సర్వే నం.69/1లోని 19 ఎకరాల 14 గుంటల భూమి ప్రభుత్వ భూమేనని రెవెన్యూ శాఖే కోర్టులో చెప్పింది. హద్దులు తేల్చి చర్యలు తీసుకోవచ్చని కోర్టు స్పష్టం చేసినా నెలలు గడుస్తున్నాయి. ఇప్పటికీ సర్వే లేదు, హద్దులు తేలలేదు, ఇదే సమయంలో మదీనగూడ సర్వే నం.224 పేరుతో నిర్మాణాలు కొనసాగుతుండటంతో ఈ జాప్యం ఎవరి కోసం? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గ్రామ మ్యాప్‌లు, సర్వే రికార్డులు, హద్దుల వివరాలు అందుబాటులో ఉన్నా 69/1 ఎక్కడ ముగుస్తుంది, 224 ఎక్కడ మొదలవుతుంది, అన్నది అధికారులు తేల్చకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

ఇదే ఇప్పుడు మియాపూర్‌లో వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న.

ఈ భూమిని ప్రభుత్వ భూమిగా, నిషేధిత జాబితాలో ఉన్న భూమిగా రెవెన్యూ శాఖే కోర్టు ముందు వాదించింది. మరోవైపు అదే ప్రాంతంలో నిర్మాణాలు చేపడుతున్న వారు తమ స్థలాలను మదీనగూడ సర్వే నంబర్ 224గా చూపుతున్నారు. కోర్టు కూడా వివాదాస్పద భూమిపై హద్దులు తేల్చి, ప్రభుత్వ భూమిగా నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేసింది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం సర్వే కనిపించడం లేదు. హద్దుల నిర్ధారణ లేదు. తుది నివేదిక లేదు. ఇక్కడే అసలు లెక్క బయటకు రావాలి. మదీనగూడ సర్వే నంబర్ 224 అసలు విస్తీర్ణం ఎంత. అందులో ఇప్పటివరకు ప్లాట్లు, రోడ్లు, భవనాల రూపంలో వినియోగమైన భూమి ఎంత, ఇంకా మిగిలిన భూమి ఎంత.

ఈ మూడు లెక్కలు రెవెన్యూ రికార్డులు తెరిస్తే తేలిపోవాల్సిందే.

224కు గ్రామ మ్యాప్, సర్వే మ్యాప్ ఉంటుంది. దానికి ఆనుకుని మియాపూర్ గ్రామ హద్దు ఉంటుంది. 69/1కు కూడా ప్రత్యేక విస్తీర్ణం కి సంబందించిన రికార్డులు ఉన్నాయి. అలాంటప్పుడు రెండు గ్రామాల మధ్య ఉన్న భూమిని ఒకదానిపై మరొకటి పడేలా ఓవర్లాప్ చూపుతు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న రెవెన్యూ ఎందుకు కదలడంలేదు. ఈ సర్వే నెంబర్ లేదా గ్రామ హద్దులు నిజంగా మారి ఉంటే ఎప్పుడు మారాయి, ఎవరి ఉత్తర్వులతో మారాయి, ఏ మ్యాప్ ని సవరించారు, ఏ సర్వే రికార్డులో నమోదు చేశారు.

ఈ ప్రాథమిక ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది ఎంఆర్వో కార్యాలయమే.

ముప్పై ఏళ్ల వివాదం.. అయినా మియాపూర్ సర్కిల్ అనుమతులు ఎలా ఇచ్చింది. ఈ భూవివాదం నిన్న మొన్న మొదలైంది కాదు. దాదాపు మూడు దశాబ్దాలుగా కోర్టులు, రెవెన్యూ రికార్డులు, పాత లేఅవుట్లు, సర్వే హద్దుల చుట్టూ వివాదాలు తిరుగుతున్నాయి.

ఇంతటి వివాద చరిత్ర ఉన్న భూమిపై నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు వస్తే మున్సిపల్ అధికారులు కేవలం దరఖాస్తులో ఉన్న సర్వే నంబర్‌ను చూసి అనుమతి ఇచ్చేస్తారా, లేక స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన బాధ్యత లేదా, జోనల్ స్థాయి అధికారులైనా, సర్కిల్ స్థాయి అధికారులైనా, స్థలానికి వెళ్లి అక్కడ రెవెన్యూ వివాదం ఉందా, కోర్టు కేసులు ఉన్నాయా, రెండు గ్రామాల సర్వే నంబర్ల మధ్య హద్దుల సమస్య ఉందా,ప్రభుత్వ భూమిపై అభ్యంతరం ఉందా, అని పరిశీలించారా, లేదా ఈ భూమి పై గత కొన్ని ఏళ్లగా వివాదాలున్నప్పుడు రెవెన్యూ క్లియరెన్స్ మినిసిపల్ అధికారులు తీసుకున్నారా లేదా కళ్ళు కేవలం ఎంత వస్తుందనే దానిపై పెట్టి అనుమతులిచారా అనేది తెలియాల్సివుంది.


పరిశీలించి కూడా అనుమతి ఇచ్చారా? లేక పరిశీలించకుండానే ఫైల్ ముందుకు నెట్టారా?

ఈ ప్రశ్నలకు మున్సిపల్ శాఖ కూడా సమాధానం చెప్పాల్సిందే.

ఎందుకంటే ఒకసారి నిర్మాణ అనుమతి చేతికి వస్తే అదే పత్రాన్ని చూపిస్తూ నిర్మాణదారులు కోర్టును ఆశ్రయిస్తున్నారు. ఆ తర్వాత చట్టబద్ధమైన ప్రక్రియ పాటించకుండా అడ్డుకోవద్దు అనే రక్షణ పొందుతున్నారు. ఇలా ఒక శాఖ ఇచ్చిన అనుమతి మరో శాఖ చర్యలకు అడ్డంకిగా మారే పరిస్థితి వస్తే, దానికి బాధ్యత ఎవరిది. మరోవైపు సర్వే ఆలస్యమయ్యే కొద్దీ నిర్మాణాలు పూర్తవుతున్నాయి. ప్లాట్లు అమ్ముడవుతున్నాయి. మూడోపక్ష హక్కులు ఏర్పడుతున్నాయి. తర్వాత ప్రభుత్వ భూమిగా తేలినా సమస్య మరింత క్లిష్టమవుతుంది.

అందుకే ఇప్పుడు ప్రజలు అడుగుతున్న ప్రశ్న చాలా సూటిగా ఉంది

సర్వే చేయడానికి మ్యాప్ లేదా, రికార్డులు లేవా, అధికారం లేదా, లేక కాలయాపనకు మరో కారణం ఉందా? ముందు 224 అసలు విస్తీర్ణం చెప్పాలి. 69/1 హద్దులు చూపాలి. రెండు గ్రామాల పటాలను ఒకే మ్యాప్‌పై ఉంచి సంయుక్త సర్వే చేయాలి. ఆ తర్వాతే భూమి ఎవరిదో, నిర్మాణాలు ఎక్కడ ఉన్నాయో తేలుతుంది. అంతవరకు పై అధికారులకు రాశాం, సమాధానం రావాలి అనే మాటలతో కాలం గడిపితే మాత్రం ఒక్క ప్రశ్న తప్పదుమరి రెవెన్యూ అధికారులు ఈ జాప్యం ఎవరి మెప్పుకోసమో సమాధానం చెప్పాల్సివస్తుంది.



::2::

Revenue, appearing for respondent Nos.4 and 5; and Mr. G. Madhusudhan Reddy, learned Standing Counsel for GHMC, appearing for respondent Nos.2 and 3, and perused the material available on record.

3. Learned Assistant Government Pleader for Revenue, based on the written instructions, submitted that as per the revenue records, the land in Survey No.69/1, total admeasuring Acs.19-14 guntas, of Miyapur Village is classified as 'Sarkari' and belongs to the Government, and the same has been included in the list of prohibitory properties under Section 22-A of the Registration Act. The petitioner is claiming title to Plot No.32 in Survey No.224 of Madeenaguda Village, Serilingampally Mandal, however she is constructing building in the Government land in Survey No.69/1 of Miyapur Village, thus the field staff of the Tahsildar, Serilingampally Mandal, are protecting the Government land from encroachment.

4. Learned counsel for the petitioner submitted that in the entire area surrounding the plot of the petitioner, there are several structures as per Ex.P12 photographs. The petitioner is proceeding with construction pursuant to the revised building permit order and work commencement letter *vide* permit No.0666/GHMC/IA/C21/2025 dated 26.05.2025.

గాంధీనగర్‌లో అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండీఏ నజర్!

- **సిఫారసులు చేసినా వదిలేది లేదు.. అధికారుల హెచ్చరిక!**
- **గాంధీనగర్‌లో నిర్మాణాలను పరిశీలించిన హెచ్ఎండీఏ అధికారులు**
- **పత్రికల్లో వరుస కథనాలతో కదిలిన యంత్రాంగం**
- **శాఖల సమన్వయంతో సమగ్ర సర్వే.. ఆక్రమణలపై చర్యలకు సిద్ధం**

సామాన్యుడి అస్త్రం / బొల్లారం :

బొల్లారం డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో అనుమతుల్లేని నిర్మాణాలు, స్థలాల ఆక్రమణల ఆరోపణలపై ఎట్టకేలకు హెచ్ఎండీఏ అధికారులు స్పందించారు. శుక్రవారం గాంధీనగర్‌లో పర్యటించిన అధికారులు హెచ్ఎండీఏ పరిధిలోని భూముల్లో చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. అనుమతులు లేకుండా స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారన్న ఆరోపణలపై ఆరా తీశారు. నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినట్లు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరి సిఫారసులతో నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

వరుస కథనాలతో కదిలిన అధికారులు!

గాంధీనగర్‌లో భూముల ఆక్రమణలు, అనుమతుల్లేని నిర్మాణాలపై గత కొన్ని నెలలుగా పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? నిబంధనల ప్రకారమే పనులు జరుగుతున్నాయా? అనే అంశాలను పరిశీలించారు. గుర్తించిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు చేపడతామని చెప్పారు.

సమగ్ర సర్వేతో ఆక్రమణల లెక్క తేలుస్తారా?

ఈ ప్రాంతంలోని భూములు, నిర్మాణాలపై స్పష్టత తీసుకురావడానికి వివిధ శాఖల అధికారుల సమన్వయంతో సమగ్ర సర్వే నిర్వహిస్తామని హెచ్ఎండీఏ అధికారులు



తెలిపారు. సర్వే అనంతరం నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. హెచ్ఎండీఏ అధికారులు సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివ్యారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. అయితే నెలల తరబడి వినిపిస్తున్న ఆక్రమణల ఆరోపణలపై ఈ పర్యటనతోనైనా స్పష్టత వస్తుందా? సర్వే నిర్వహించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారా, లేక పరిశీలనకే పరిమితమవుతారా, అన్నది వేచి చూడాల్సిందే.

డంపింగ్ యార్డ్ కాలుష్యంపై నిరాహార దీక్ష చేస్తా: మల్లారెడ్డి

- **జవహర్ నగర్ డంప్ యార్డ్‌పై ఆమరణ దీక్ష చేస్తానన్న మల్లారెడ్డి**
- **రోజుకు ఇద్దరు అనుమానాస్పదంగా చనిపోతున్నారని ఆవేదన**
- **డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలని డిమాండ్**



హైదరాబాద్, అక్టోబర్ 23

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా త్వరలోనే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని ఆయన ప్రకటించారు. జవహర్ నగర్‌పై ఓ అమెరికన్ యూనివర్సిటీ విడుదల చేసిన సర్వే ఫలితాలు తనను తీవ్రంగా కలచివేశాయని అన్నారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. "జవహర్ నగర్ నా నియోజకవర్గంలో ఉంది. అది నా గుండెకాయ. ప్రపంచంలోనే అత్యధికంగా మీథేన్ విషవాయువులు విడుదలవుతున్న ప్రాంతాల్లో జవహర్ నగర్ 4వ స్థానంలో ఉందని సర్వే చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో రోజుకు కనీసం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మరణిస్తున్నారు. వారి మృతికి కారణాలు తెలియడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

సరాకలో గ్యాస్ లీక్.. ఇద్దరి ప్రాణాలు బలి!

- **మృతుల కుటుంబాలకు రూ.70 లక్షల చొప్పున పరిహారం**
- **కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకోం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**
- **క్లోరోఫామ్ లీకేజీతో విషాదం.. పలువురు కార్మికులకు అస్వస్థత**
- **సిగాచి ఘటన నుంచి గుణపాఠం నేర్చుకోరా?.. భద్రతా లోపాలపై సమగ్ర విచారణకు డిమాండ్**

సామాన్యుడి అస్త్రం / జిన్నారం :

పరిశ్రమల లాభాల కోసం కార్మికుల ప్రాణాలను పణంగా పెడితే సహించేది లేదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హెచ్చరించారు. గడ్డపోతారం పారిశ్రామికవాడలోని సరాక పరిశ్రమలో క్లోరోఫామ్ లీకై ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగాచి పరిశ్రమ ప్రమాదం మిగిల్చిన విషాదం మరువకముందే మరో పరిశ్రమలో కార్మికులు బలికావడం ఆందోళనకరమన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పేరుతో కార్మికుల భద్రతను గాలికొదిలేస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. శుక్రవారం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఆయన పరిశ్రమ యాజమాన్యం, సంబంధిత అధికారులతో మాట్లాడి ఘటన వివరాలను తెలుసుకున్నారు.

నైట్ షిఫ్ట్‌లో విషాదం.. ఇద్దరి మృతి

గడ్డపోతారం పారిశ్రామికవాడలోని సరాక పరిశ్రమలో గురువారం అర్ధరాత్రి సమయంలో క్లోరోఫామ్ లీకేజీ చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సుదర్శన్‌రావు, బాలాజీ అనే ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఘటన జరిగిన సమయంలో నైట్ షిఫ్ట్‌లో సుమారు 48 మంది కార్మికులు విధుల్లో ఉన్నట్లు సమాచారం. మరో ఆరుగురు కార్మికులు అస్వస్థతకు గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందినట్లు తెలిసింది. వీరిలో ఒకరు శుక్రవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ప్రమాదానికి అసలు కారణమేంటి? గ్యాస్ లీకేజీని ముందుగానే గుర్తించే రక్షణ వ్యవస్థలు ఉన్నాయా? అత్యవసర పరిస్థితుల్లో కార్మికులను కాపాడే ఏర్పాట్లు చేశారా? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాలని ఎమ్మెల్యే కోరారు.

మృతుల కుటుంబాలకు రూ.70 లక్షల పరిహారం

ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి భరోసా ఇచ్చారు. పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.70 లక్షల చొప్పున పరిహారం, అంత్యక్రియల ఖర్చుల కోసం అదనంగా రూ.లక్ష చొప్పున అందించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, చికిత్స విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని పరిశ్రమ యాజమాన్యానికి సూచించారు.

సిగాచి ప్రమాదం తర్వాతైనా మారరా?

సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదం తర్వాత కూడా ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం ఆందోళన కలిగిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని స్పష్టం చేశారు. ప్రమాదాలను నివారించేందుకు అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని సూచించారు. సరాక ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లలో లోపాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ నెహ్రూ, కమిషనర్ పి.తాన్య, డీఎస్పీ, సీఐలు, తహసీల్దార్ ఆంటోనీ, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్‌గౌడ్, స్థానిక నాయకులు ప్రకాశంచారి, గద్దె గణేష్, కుమార్ యాదవ్, పెంటేష్, పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మంచినీళ్లే ఇవ్వలేరు..
విశ్వనగరమంటారా?

బల్దియాపై తంగేడు జెండా ఎగరేస్తాం.. రేవంత్ సర్కారుపై కల్వకుంట్ల కవిత ధ్వజం

- రూ.11 వేల కోట్ల బడ్జెట్ ఉన్నా అభివృద్ధి ఎక్కడ?.. నకిలీ సమ్మిట్లతో ఎన్ని ఉద్యోగాలిచ్చారని నిలదీత
- చెత్త సేకరణ కార్మికుల ఉపాధి దెబ్బతీస్తే సీఎం ఇంటి ముందు చెత్త పోస్తామని హెచ్చరిక
- ప్రతి డివిజన్‌లో 24 గంటల ఆసుపత్రి.. ఐటీ ఉద్యోగులకు ప్రత్యేక పాలసీ.. మియాపూర్ రాజధాని రణభేరిలో హామీలు



సామాన్యుడి అస్త్రం / సైబరాబాద్ బ్యూరో :

విశ్వనగరమంటూ గొప్పలు చెప్పుకోవడమే తప్ప హైదరాబాద్‌లో సామాన్యుడికి కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటికీ మురికి నీళ్లు తాగాల్సిన పరిస్థితి ఉందని, రక్షిత మంచినీళ్లే అందించలేని ప్రభుత్వం నగరాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్తామంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. వేల కోట్ల బడ్జెట్ ఉన్నా అభివృద్ధి కనిపించడం లేదని, పెట్టుబడుల పేరుతో పెద్దపెద్ద సదస్సులు నిర్వహించడం తప్ప యువతకు ఉద్యోగాలు కల్పించడం లేదని విమర్శించారు. శుక్రవారం మియాపూర్‌లోని నరేన్ గార్డెన్స్‌లో టీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రాజధాని రణభేరి' సదస్సులో ఆమె ప్రసంగించారు. నగరంలోని మంచినీటి సమస్యలు, పారిశుధ్య కార్మికుల ఉపాధి, ఐటీ ఉద్యోగుల భద్రత, ప్రభుత్వ పెట్టుబడుల విధానాలపై మాట్లాడిన కవిత.. రాబోయే బల్దియా ఎన్నికల్లో టీఆర్ఎస్ జెండా ఎగరేస్తామని ప్రకటించారు.

వేల కోట్ల బడ్జెట్.. కనీస సౌకర్యాలేవి?

జీహెచ్ఎంసీ పరిధిలో రూ.11 వేల కోట్ల బడ్జెట్ ఉన్నా ప్రజలకు అవసరమైన కనీస వసతులు కల్పించడం లేదని కవిత విమర్శించారు. ఒకవైపు వీధికుక్కల బెడద, మరోవైపు దోమల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలు ప్రాంతాల్లో మంచినీరు, పారిశుధ్యం వంటి కనీస అవసరాలు కూడా తీరడం లేదని పేర్కొన్నారు. నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పే పాలకులు ముందుగా సామాన్యుడి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. చరిత్ర తెలియని వాళ్లు నగర భవిష్యత్తును నిర్మించలేరని వ్యాఖ్యానించారు. నిజాం పాలనలో హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధి ఆనవాళ్లు ఇప్పటికీ కనిపిస్తున్నాయని గుర్తుచేశారు. ప్రజలకు ఉపయోగపడని ప్రచార కార్యక్రమాల కంటే మానవత్వంతో కూడిన అభివృద్ధి అవసరమన్నారు.

50 వేల మంది కార్మికుల పొట్టగొడతారా?

హైదరాబాద్‌లో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరిస్తున్న సుమారు 50 వేల మంది కార్మికుల ఉపాధిని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. చెత్త సేకరణ బాధ్యతలను రాంకీ సంస్థకు అప్పగించే పేరుతో కార్మికులను తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. ఏళ్ల తరబడి ఇదే పనిపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో కార్మికులను రోడ్డున పడేయడం అన్యాయమన్నారు. కార్మికుల పొట్టగొట్టే నిర్ణయాలు తీసుకుంటే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి ముందు చెత్త పారబోసి నిరసన తెలుపుతామని స్పష్టం చేశారు. పారిశుధ్య వ్యవస్థను మార్చే ముందు అందులో పనిచేస్తున్న కార్మికుల ఉపాధికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

పెట్టుబడులంటున్నారు.. ఉద్యోగాల లెక్క చెప్పరేం?

గ్లోబల్ సమ్మిట్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని కవిత ఆరోపించారు. వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ప్రచారం చేస్తున్న ప్రభుత్వం.. వాస్తవంగా ఎన్ని కంపెనీలు వచ్చాయి? ఎన్ని పరిశ్రమలు ప్రారంభమయ్యాయి? ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు? అనే వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. నకిలీ కంపెనీలు, ఒప్పందాల పేరుతో పెట్టుబడులు వచ్చినట్లు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పరిశ్రమల పేరుతో రైతుల భూములు తీసుకుంటున్నా యువతకు ఉపాధి కల్పించడం లేదని విమర్శించారు. భూముల వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి పేరును ప్రస్తావిస్తూ ఆరోపణలు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే సదస్సులను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రానికి ప్రచార ఆర్భాటాలు కాదని, ఉద్యోగాలు, ఉపాధి కల్పించే కార్యక్రమాలు కావాలని డిమాండ్ చేశారు.

ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక విధానం ఏది?

హైదరాబాద్ అభివృద్ధిలో ఐటీ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని కవిత పేర్కొన్నారు. వేలాది మంది ఉద్యోగుల కృషితోనే నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. వారి తెలివితేటలు, నైపుణ్యానికి సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. ఐటీ కంపెనీలు విస్తరిస్తున్నా ఉద్యోగుల భవిష్యత్తు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక విధానం లేకపోవడం బాధాకరమన్నారు. ఐటీ రంగంలో పనిచేస్తున్న వారి ప్రయోజనాలను కాపాడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఓట్లకు బాటిళ్లు.. ప్రజలకు ఆసుపత్రులు వద్దా?

ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు డబ్బులు, మద్యం ఖర్చు చేసే నాయకులు ప్రజల ఆరోగ్యాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని కవిత ప్రశ్నించారు. ప్రతి వెయ్యి మందికి అవసరమైన వైద్యం, మందులు అందుబాటులో ఉండాలని అన్నారు. రాబోయే బల్దియా ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు అవకాశం కల్పిస్తే ప్రతి డివిజన్‌లో ఒక ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ఆసుపత్రుల్లో 24 గంటలూ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించే విధానాల కోసం కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై పాలకులు దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. బియ్యం సహా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా వాటిని నియంత్రించే చర్యలు కనిపించడం లేదని మండిపడ్డారు.

పసుపు జెండా కాదు.. తంగేడు పువ్వు రంగు!

తమ పార్టీ జెండాపై జరుగుతున్న చర్చకు కవిత సమాధానమిచ్చారు. తమది పసుపు జెండా కాదని, తెలంగాణ ప్రత్యేకతను చాటే తంగేడు పువ్వు రంగు జెండా అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ఎవరికివారు తామే గొప్పవాళ్లమని చెప్పుకుంటున్నారని విమర్శించారు. రాజకీయాల్లో పదవుల కంటే ప్రజల కోసం పనిచేయడమే ముఖ్యమని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని, భవిష్యత్తులో వారే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా ఎదుగుతారని చెప్పారు. ఎన్నికల్లో ఓట్లు వేసేటప్పుడు ప్రతి ఓటుకు ఒక బాటిల్, ప్రతి వెయ్యి ఓట్లకు ఒక ఆసుపత్రి ఎందుకు ఉండకూడదని ప్రశ్నిస్తూ ప్రజలకు మేలు చేసే రాజకీయాలు అవసరమన్నారు.

బల్దియా ఎన్నికలే లక్ష్యం.. శ్రేణులకు దిశానిర్దేశం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని కవిత పిలుపునిచ్చారు. మంచినీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, ఉపాధి వంటి సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. నగర ప్రజల అవసరాలను ప్రధాన ఎజెండాగా చేసుకుని ఎన్నికలను ఎదుర్కొంటామని తెలిపారు. బల్దియాపై తంగేడు పువ్వు రంగు జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్రేటర్ అధ్యక్షుడు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చెంపదెబ్బ..
హెడ్ కానిస్టేబుల్‌పై ఆరోపణలు!

- వాహనం సీజ్ చేసి దుర్భాషలాడారు.. మేడ్చల్ పోలీసుల తీరుపై బాధితుడు గిరి ఆవేదన
- తనను చెంపపై కొట్టారని హెడ్ కానిస్టేబుల్ ఖలీల్‌పై గిరి ఆరోపణ
- మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తీసుకోవచ్చు.. దాడి చేసే అధికారం ఎవరిచ్చారు?
- తనిఖీల్లో పోలీసుల వ్యవహారశైలిపై ప్రశ్నలు.. ఘటనపై విచారణ జరపాలని డిమాండ్



సామాన్యుడి అస్త్రం / మేడ్చల్ :

మద్యం సేవించి వాహనం నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే చేయి చేసుకుంటే ఎలా? డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో తనపై హెడ్ కానిస్టేబుల్ దాడి చేశారంటూ ఓ వాహనదారుడు చేసిన ఆరోపణలు మేడ్చల్‌లో చర్చనీయాంశంగా మారాయి. మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ తనను చెంపపై కొట్టడంతో పాటు దుర్భాషలాడారని బాధితుడు గిరి ఆరోపించారు. తన వాహనాన్ని కూడా సీజ్ చేశారని వాపోయారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడాన్ని ఎవరూ తప్పుపట్టరని, అయితే తనిఖీల పేరుతో వ్యక్తులపై చేయి చేసుకోవడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న తలెత్తుతోంది.

తనిఖీల్లో చెంప చెళ్లుమనిపించారంటూ ఆరోపణ!

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ తనతో దురుసుగా వ్యవహరించారని గిరి ఆరోపించారు. తనను చెంపపై కొట్టడమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించారని తెలిపారు. అనంతరం వాహనాన్ని సీజ్ చేశారని పేర్కొన్నారు. అయితే తనిఖీల సమయంలో అసలు ఏం జరిగింది? పోలీసులు ఏ కారణంతో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు? దాడి జరిగినట్లు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలు స్పష్టం కావాల్సి ఉంది.

తప్పు చేస్తే కేసు పెట్టాలి.. కొట్టే అధికారం ఉందా?

రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం అవసరమే. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిందే. అయితే తనిఖీల సమయంలో పోలీసులు కూడా నిబంధనలకు లోబడి వ్యవహరించాల్సిన బాధ్యత ఉంది. వాహనదారుడు తప్పు చేస్తే ఆధారాలతో కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలే తప్ప దాడి చేయడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గిరి చేసిన ఆరోపణల నేపథ్యంలో హెడ్ కానిస్టేబుల్ వ్యవహారశైలిపై విచారణ జరపాల్సిన అవసరం ఉందనే ప్రశ్న ముందుకొచ్చింది.

వాహనం సీజ్.. నిబంధనలు పాటించారా?

బాధితుడు గిరి ఆరోపించినట్లుగా వాహనాన్ని సీజ్ చేసి ఉంటే అందుకు సంబంధించిన కారణాలు, నమోదు చేసిన కేసు వివరాలు, బ్రీత్ అనలైజర్ పరీక్ష ఫలితాలు వెల్లడించాల్సి ఉంది. వాహనాన్ని స్వాధీనం చేసుకునే విషయంలో నిర్దేశిత విధానాలను అనుసరించారా? బాధితుడికి సంబంధిత పత్రాలు అందించారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. తనిఖీలు జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల దృశ్యాలు, అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలను పరిశీలిస్తే ఘటనపై వాస్తవాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఉన్నతాధికారులు స్పందిస్తారా?

పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే విధి నిర్వహణలో పారదర్శకత అవసరం. ఒకవైపు రోడ్డు భద్రత కోసం కఠిన చర్యలు తీసుకుంటూనే మరోవైపు పౌరుల గౌరవానికి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉంది. ఈ నేపథ్యంలో గిరి చేసిన ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది. హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ వివరణతో పాటు తనిఖీలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తే ఆరోపణలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి: కేటీఆర్



- దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి పాలన తాత్కాలికమేనని, త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా
- కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం
- కరెంట్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన గుణపాఠం చెబుతుందన్న కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 23(సామాన్యుడి అస్త్రం)

దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. తీవ్రమైన విద్యుత్ కోతల వల్ల రైతులు అల్లాడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంపై నిపుణులు పది నెలల ముందే హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హడావిడి మరికొద్దిరోజులు మాత్రమే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు.జాతీయ రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలే దేశంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆశించిన ఫలితం ఉండదని, అటు ప్రధాని మోదీ పాలనలోనూ దేశానికి చేకూరిన ప్రయోజనం ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ నుంచి గెలిచిన ఎంపీలెవరూ పార్లమెంటులో గళం విప్పడం లేదని ఆయన దుయ్యబట్టారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే నేడు యువత రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి, కేవలం ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు.

ఎండాకాలం పంటలకు నీళ్లు అసాధ్యం

8 నెలలు ఎల్ నినోతో తీవ్ర పరిస్థితులు ప్రజాప్రతినిధులు గ్రామాల బాటపట్టాలి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 23 (సామాన్యుడి అస్త్రం)

ఎల్ నినో వల్ల 8 నెలలపాటు ప్రమాదకర పరిస్థితులు ఉంటాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి() సూచించారు. 'వచ్చేది గడ్డుకాలమే. ఇది క్యాన్సర్ లాంటి నిజం. ప్రజలకు ముందే చెప్పడం మంచిదని చెబుతున్నాం. వచ్చే నాలుగు నెలలు సాగు కు చుక్క నీరూ దొరకదు. తాగడానికే నీళ్లు కష్టమయ్యే పరిస్థితి ఉంది.. అలాంటిది ఎండాకాలం పంటలకు నీళ్లు ఇవ్వడం అసాధ్యం' అని పేర్కొన్నారు.ఎల్ నినో కూడా కరోనా లాంటి విపత్కర పరిస్థితేనని, మరో 8 నెలల పాటు ఎండలు తీవ్రం గా ఉంటాయన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు, సీనియర్ నేతలు సమావేశమయ్యారు. ఎల్ నినో ప్రభావం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, సర్.. తదితర అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. కరువును ఎలా ఎదుర్కోవాలనే అంశంపై చర్చించామన్నారు.

ప్రజల భాగస్వామ్యం ఉంటేనే..!

కరువు, విపత్తులను మనం నిలువరించలేమని, కరువుపై 6 నెలల నుంచి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 'అక్టోబర్‌లో మొదలైన కరువు జులై వరకు ఉంటుంది. ఎండ వేడి పెరుగుతుంది.. నీటి ఆవిరి పెరుగుతుంది.. నీటి సమస్య వస్తుంది. వచ్చే నాలుగు నెలలు సాగుకు చుక్కనీరు కూడా దొరకదు. ప్రజల భాగస్వామ్యం లేకుండా కరువును ఎదుర్కోలేం. 8 నుంచి 10 నెలలపాటు ప్రమాదకరమైన పరిస్థితులు ఎదుర్కోబోతున్నాం. వ్యవసాయానికి నీళ్లు ఇవ్వడం జరగదు. ఆరుతడి పంటలు, కూరగాయల సాగు మాత్రమే చేయాలి. పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది' అని ఆయన అప్రమత్తం చేశారు.

హరీశ్‌ను నమ్మి పంటలు వేయొద్దు..

'ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని రాజకీయ దురుద్దేశంతో బీఆర్ఎస్ నేతలు తప్పుదు ప్రచారం చేస్తున్నారు. దేశంలోని మహారాష్ట్ర, ఏపీ, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పాటు ప్రపంచంలోని 100 దేశాలపై ఎల్ నినో ప్రభావం ఉంది. మహారాష్ట్ర లాంటి అభివృద్ధి చెందిన రాష్ట్రంలోనూ నీటి ఎద్దడి ఉంది.ఆ రాష్ట్రంలో 20శాతం తక్కువ నీటిని వాడాలని నిర్ణయించారు. మరో 8 నెలల పాటు ఎండలు తీవ్రంగా ఉంటాయి. ఎండల తీవ్రతకు ఇండ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి ఉండదు. 3 నెలల కింద ఎల్ నినో ప్రభావం పెద్దగా లేదు. ఏదోలా వానాకాలం పంటల నుంచి బయటపడ్డాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'కరువుపై ఆరు నెలల నుంచి ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని, కాంగ్రెస్ వల్లే కరువు వచ్చిందని కొందరు మాట్లాడుతున్నారు.రాజకీయ దురుద్దేశంతో కూడిన ప్రకటనలు చేస్తున్నారు. మామ, అల్లుళ్లు మాత్రమే మేధావులా.. ? బ్రిటన్ లాంటి దేశంలో కూడా ఎల్ నినో వల్ల కరువును ఎదుర్కొంటున్నారు' అని కేసీఆర్, హరీశ్‌రావుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటున్న హరీశ్ రావును నమ్ముకుని పంటలు వేసుకుంటే.. మట్టి పోసి అంబలి తాగాల్సి వస్తుంది. ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి.. ప్రజల్లో అవగాహన కల్పించాలి' అని కాంగ్రెస్ నేతలకు సీఎం సూచించారు.

బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి..

'బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టే ఓపిక మన నేతలకు ఉండట్లేదు. ప్రజలకు సరిగ్గా వివరించకపోతే.. మనం రాజకీయంగా దెబ్బతింటాం. మనం వాస్తవాలు చెప్పకపోతే.. బీఆర్ఎస్ నేతల ప్రచారాన్నే జనం నమ్ముతారు' అని కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ సూచించారు. 'చేసిన పనిని చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డాం.ఎల్ నినో సమయంలో 20వేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వడం అనేది అద్భుతమైన విజయం. మా ఊరు కొండారెడ్డిపల్లిలో ప్రతి ఇంటికి సోలార్ సిస్టం పెట్టారు. వాళ్ల ఇంటి అవసరాలు తీరడంతోపాటు బయటకు అమ్మి రూ. 10 వేల నుంచి 15 వేల వరకు సంపాదించుకుంటున్నారు' అని తెలిపారు. ఈసారి ఊహించకుండా 20 శాతం వరకు విద్యుత్ వినియోగం పెరిగిందని, అధికారులు 24 గంటలూ కష్టపడి విద్యుత్ సరఫరా చేస్తున్నారని, ఈ విషయంలో భట్టి విక్రమార్కను, అధికారులను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజాప్రతినిధులు గ్రామాల బాట పట్టాలి

సంక్రాంతి పండుగ తర్వాత నుంచి మే నెలాఖరు వరకు ప్రజాప్రతినిధులంతా గ్రామాల బాట పట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రజాప్రతినిధుల ఫోన్లలో మానిటరింగ్ యాప్ పెట్టి పర్యవేక్షిస్తామని.. గ్రామాల్లో, వ్యవసాయ భూముల్లో మట్టి పనుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని చెప్పారు. 'ప్రతి మనిషికీ పని కల్పించాలి.. ప్రతి ఒక్కరికీ కడుపు నిండా అన్నం పెట్టాలి. ఇందు కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలి' అని స్పష్టం చేశారు.

ఏసీల వాడకాన్ని తగ్గించుకోండి..

ఎల్ నినో ప్రభావం వల్ల ఎండ వేడి విపరీతంగా పెరుగుతుందని, నీళ్లు అందుబాటులో ఉండవని.. ఎండ వేడి, నీటి కొరత వల్ల విద్యుత్ వినియోగం బాగా పెరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ ఏడాది 20వేల మెగావాట్లకు పైగా విద్యుత్ వినియోగం జరిగిందని తెలిపారు. 'తాగడానికి నీళ్లు లేవు.. ఇక వ్యవసాయానికి నీళ్లు ఎలా ఇస్తాం..? తాగునీటి అవసరాలు తీర్చుకోవడం తప్ప వేరే గత్యంతరం లేదు. ఇది క్యాన్సర్ లాంటి నిజం.. ముందే ప్రజలకు చెప్పడం మంచిది.సాగు నీరే లేనప్పుడు వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వడం అసాధ్యం. విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంది. యూనిట్ కు రూ. 15 పెట్టినా కరెంట్ దొరికే పరిస్థితి లేదు. కరెంట్ విషయంలో పొదుపు మంత్రం పాటించాలి. ప్రభుత్వ ఆఫీసుల్లో పగలు ఫ్యాన్లు వేయొద్దు. ఏసీల వాడకాన్ని తగ్గించుకోవాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలి' అని ఆయన అన్నారు. ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సబ్ కమిటీని ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

కేసీఆర్ మాటలు నమ్మి శ్మశానానికి..!

2019, 2020లో కరోనా వచ్చింది. కరోనా గురించి అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు.. ఎండ కొడితే, క్రోసిన్ వేసుకుంటే పోతుందని కేసీఆర్ దబాయించి మాట్లాడారు. కరోనాను సీసాలో వేసి బంధిస్తానన్నట్లుగా ఆయన అన్నారు. నాడు లక్షలాది మంది కరోనాతో చనిపోయారు. శ్మశానాల్లో స్థలం లేని పరిస్థితి ఏర్పడింది. నాడు ముఖ్యమంత్రి స్థాయిలో కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడితే ప్రజలు నమ్మారు. ఆయన బాధ్యత లేకుండా కరోనాపై మాట్లాడటం వల్ల ఆ మాటలు నమ్మి చాలా మంది శ్మశానాలకు వెళ్లారు.కేసీఆర్ మాటలు నమ్మని వాళ్లు ఈ రోజు బతికి ఉన్నారు. కోట్లాది మంది వలస కార్మికులు కరోనా సమయంలో సొంత ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఉపాధి హామీ పథకం ఆ నాడు ఆకలి తీర్చింది. మతం పేరుతో విడగొట్టి అధికారంలోకి రావాలని మోదీ అంటున్నారు.. మానవత్వాన్ని కూడగట్టి అధికారంలోకి రావాలని మనం అంటున్నాం. కరోనా సమయంలో మోదీ ఏం చెప్పినా చేశాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

వానాకాలం పంటలను రక్షిస్తాం..

'వానాకాలం పంటలను ఏదో రకంగా రక్షిస్తాం.. కొనుగోలు చేస్తాం. ఏడు రకాల సన్న వడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని గత సీజన్‌లో చెప్పాం. సన్న వడ్లను ఏడు రకాలకే పరిమితం చేయడం బోనస్ ఎగ్గొట్టడానికేనని హరీశ్ రావు ఆరోపించారు. మార్కెట్లో రూ.3,400 నుంచి రూ.4,000 వరకు ఇతర రాష్ట్రాల వ్యాపారులు అడ్వాన్స్‌లు ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. ప్రజలు నమ్మి ఏడు రకాల సన్న వడ్లు పండించినందుకు అత్యధిక ధర వచ్చింది. కేటీఆర్, హరీశ్ రావు బద్నాం చేశారు.కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చుని ప్రణాళికలు వేస్తే.. కేటీఆర్, హరీశ్ రావు అమలు చేస్తున్నారు. మనిషి పెరిగితే ఆలోచన పెరుగుతుందని అనుకోవడం అవగాహనారాహిత్యమే. తాటి చెట్టులా పెరిగినా ఆలోచన పెరగని వాడే హరీశ్ రావు. వడ్ల ధరలు



పెరిగితే ఆటోమేటిక్‌గా బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ఈ విషయం హరీశ్ రావుకు తెలియదా..? కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి' అని సీఎం రేవంత్ అన్నారు.

15 లక్షల పంప్‌సెట్లు ఎండిపోయాయి..

30 లక్షల పంప్‌సెట్లలో 15 లక్షలు ఎండిపోయాయని, వచ్చే సీజన్‌లో చుక్క నీరు కూడా దొరకదని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. 'ప్రాజెక్టుల్లో 20 శాతం నీటి నిల్వలు కూడా లేవు. ప్రాజెక్టుల్లో 200 టీఎంసీల నీళ్లు కూడా లేవు.. డెడ్ స్టోరేజీకి చేరాయి. తాగునీటికి తప్ప సాగుకు ఏ మాత్రం అవకాశం లేదు. ఈ విషయాన్ని దాచిపెడితే క్యాన్సర్‌లా మారుతుంది. ప్రభుత్వం నిజాలను ప్రజలకు వెల్లడించకపోతే అన్ని రకాలుగా దెబ్బతింటాం. రైతు వేదికల్లో రైతులకు అవగాహన కల్పించాలి.నోరులేని మూగజీవాలకు పశుగ్రాసం అత్యంత కీలకం. గ్రామాల్లో పశువుల కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి.. పశుగ్రాసం, తాగునీరు అందించాలి. ఉపాధి హామీ పథకంలో ఈ కార్యక్రమాలు చేపట్టాలి' అని సీఎం రేవంత్ తెలిపారు. 'మేం ఆరు నెలల నుంచి ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. 3 నెలల క్రితం మేం ఎల్ నినోపై మాట్లాడినప్పుడు ఎవరికి అర్థం కాలేదు. నీళ్లు కావాలని, కరెంట్ కావాలని ఎమ్మెల్యేలు ఇప్పుడు అడుగుతున్నారు. ఎంత కష్టమైనా వానా కాలం పంటకు నీరు ఇస్తాం. హైదరాబాద్‌తో పాటు నగరాలు, గ్రామాల్లో తాగు నీరు సమస్య రాకుండా చూడాలి. తాగు నీటి సమస్యపై టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఆ నంబర్‌కు వచ్చే సమస్యలు వెంటనే పరిష్కరించాలి' అని చెప్పారు.

ఎల్ నినోపై ప్రతిరోజూ బులెటిన్..

ఎల్ నినో వల్ల ఎండలు మండిపోతాయని, వడ దెబ్బ ప్రభావంతో ప్రజలు ప్రాణాలు పోకుండా జాగ్రత్త వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'ఎల్ నినోపై ప్రతి రోజూ ఒక బులెటిన్ విడుదల చేస్తాం. ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు రోజువారీ సమాచారం ఇస్తారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గాంధీభవన్‌లో హెల్ప్‌డెస్క్ పెట్టి అందరికీ సమాచారం ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ కూడా ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలి' అని ఆయన సూచించారు.

మోదీపై జనంలో వ్యతిరేకత..

దేశంలో ప్రధాని మోదీపై విపరీతమైన వ్యతిరేకత ఉందని.. నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తున్నదని.. జెన్ జీ ఉవ్వెత్తున ఉద్యమం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'సర్'ను అడ్డుపెట్టుకొని ఈసారి గెలవాలని మోదీ ప్రయత్నిస్తున్నారని, దేశంలో ఆయన రెండు రకాల పౌరులను తయారు చేస్తున్నారని, ఇందులో ఒకరు ఓటు హక్కు ఉన్న ఆగర్భశ్రీమంతులు, మరొకరు ఓటు హక్కులేని నిరుపేదలని తెలిపారు. ఇప్పటికే 13 కోట్ల ఓట్లను తొలగించారని దుయ్యబట్టారు. 'మోదీ మొదటిసారి ప్రధాని అయినప్పుడు దేశంలో 81 కోట్ల ఓట్లు ఉన్నాయి. రెండోసారి ప్రధాని అయినప్పుడు 91 కోట్ల ఓట్లు ఉన్నాయి. 2024లో మూడోసారి ప్రధాని అయినప్పుడు 97 కోట్ల ఓట్లు ఉన్నాయి. 2029 ఎన్నికలకు ఇప్పటికే 13 కోట్ల ఓట్లను తొలగించారు.ఓట్ల సంఖ్య 84 కోట్లకు పడిపోయింది. 2026 నాటికి దేశ జనాభా 140 కోట్లకు పెరిగింది. దేశ జనాభా పెరిగితే ఓట్ల సంఖ్య కూడా పెరగాలి కదా..? మోదీ నాలుగోసారి ప్రధాని కావడానికి 20 కోట్ల ఓట్లను తగ్గించాలని చూస్తున్నారు' అని సీఎం ఆరోపించారు. 'జ్ఞానేశ్ గో బ్యాక్' అనే నినాదంతో రాహుల్ గాంధీ ముందుకు వెళ్తున్నారని, నవంబర్ 1న రాంలీలా మైదానంలో జరగబోయే ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. తెలంగాణ నుంచి 10 వేల నుంచి 15 వేల మంది ఢిల్లీకి రావాలని పార్టీ అధిష్ఠానం కోరిందని, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులే 15 వేల మంది ఉన్నారని తెలిపారు. నవంబర్ 1న రాంలీలా మైదానంలో తెలంగాణ తడాఖా చూపించాలన్నారు. 'ఇటీవల సిరిసిల్లలో ఎలా తడాఖా చూపించామో, రాంలీలా మైదానంలో కూడా మనం తడాఖా చూపించాలి. పేదల ఓటు హక్కును కాజేయడానికి మోదీ ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోం' అని చెప్పారు. కాగా.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలని, యువకులు సామా రామ్మోహన్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని పార్టీ ఎంపిక చేసిందని, వచ్చే 30 ఏండ్లపాటు పార్టీ కోసం పనిచేస్తారని, అందరం కలిసి గెలిపించుకోవాలని కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

ప్రజల రక్షణే ప్రథమ ప్రాధాన్యం

భద్రత ఉన్నప్పుడే రాష్ట్రానికి ఎక్కువ పెట్టుబడులు
సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
టీజీఎస్పీఎఫ్ 36వ రైజింగ్‌డే పరేడ్‌లో పాల్గొన్న భట్టి

పటాన్‌చెరు అక్టోబర్ 23 (సామాన్యుడి అస్త్రం)

రాష్ట్ర భద్రత, ప్రగతి పరస్పరం ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయని, భద్రత ఉన్నప్పుడే రాష్ట్రానికి పెద్ద ఎత్తు న పెట్టుబడులు వస్తాయని, ప్రజల రక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క(వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్‌లో ఉన్న టీజీఎస్పీఎఫ్ సెక్యూరిటీ అకాడమీలో నిర్వహించిన 36వ రైజింగ్ డే పరేడ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, పోలీసు కవాతును తిలకించారు.ఈ



సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ సచివాలయం, శాసనసభ, హైకోర్టు, నాగార్జునసా గర్ ప్రాజెక్టుతో పాటు ప్రధాన దేవాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, కేంద్ర ప్రభు త్వ సంస్థలు కలిపి మొత్తం 67 కీలక సంస్థలకు దాదాపు రెండువేల మంది టీజీఎస్పీ ఎఫ్ సిబ్బంది నిరంతర సేవలు అందిస్తున్నారని కొనియాడారు. జైపూర్, యాదాద్రి, భద్రాద్రి కొత్తగూడెం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో ఎస్పీఎఫ్ అందిస్తున్న భద్రతా సేవ లను ప్రత్యేకంగా ప్రశంసించారు. 'విద్యుత్ కేంద్రాలు రాష్ట్రానికి వెలుగులు ఇస్తే.. ఆ వెలుగులను కాపాడే బాధ్యత ఎస్పీఎఫ్‌ది' అని ఆయన వ్యాఖ్యానించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా డ్రోన్లు, కృత్రిమ మేధ, ఆధునిక సీసీటీవీ కెమెరాలు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సిబ్బంది తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. ఎస్పీఎఫ్ బలగాల సంక్షేమానికి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు.బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ భద్రతా రంగంలో విశేష సేవలందిస్తున్న సిబ్బందిని ఆ యన అభినందించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భద్రతా వ్యవస్థలు మరింత పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ సంస్థలు, ప్రజల ఆస్తులు, కీలక వ్యవస్థలకు రక్షణ కల్పించడంలో టీజీఎస్పీఎఫ్ సిబ్బంది పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ వేడుకల్లో టీజీఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అమెరికాలో విషాదం.. గుండెపోటుతో ఖమ్మం యువతి మృతి

నాలుగేళ్ల క్రితం ఉన్నత విద్య కోసం న్యూజెర్సీ వెళ్లిన అక్షిత
మాస్టర్స్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న యువతి
మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు కుటుంబ సభ్యుల యత్నాలు

హైదరాబాద్, అక్టోబర్ 23,(సామాన్యుడి అస్త్రం)

అమెరికాలో ఉజ్వల భవిష్యత్తును వెతుక్కుంటూ వెళ్లిన ఓ తెలుగు యువతి గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూసింది. తెలంగాణలోని ఖమ్మం జిల్లాకు చెందిన అక్షిత (26) న్యూజెర్సీలో తుదిశ్వాస విడిచింది. ఈ విషాదకర ఘటన ఆమె కుటుంబ సభ్యులతో పాటు జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపింది.ఖమ్మం ట్రేడర్స్ అసోసియేషన్ ఇంపోర్ట్స్ వింగ్ అధ్యక్షుడు నల్లమల్ల ఆనంద్ కుమార్తె అక్షిత, నాలుగేళ్ల క్రితం ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లింది. అక్కడ మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి, ప్రస్తుతం ఉద్యోగ వేటలో ఉంది. న్యూజెర్సీలోని అల్బానీ ప్రాంతంలో తన సోదరుడు అక్షయ్‌తో కలిసి ఆమె నివసిస్తోంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, గురువారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఏడు గంటలకు అక్షిత తన తండ్రితో ఫోన్‌లో మాట్లాడింది.

మీ-సేవలోడ్రైవింగ్ లైసెన్సు వీడియో!

దీపావళి తర్వాత అమల్లోకి

హైదరాబాద్, అక్టోబరు 23 (సామాన్యుడి అస్త్రం)

డ్రైవింగ్ లైసెన్సు పొందేందుకు మీ-సేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్‌తోపాటు ఇకపై 'వీడియో వీక్షణ' సదుపాయం కూడా పొందవచ్చు. ఇందుకు సంబంధించి రవాణా శాఖ, మీ-సేవ విభాగం అధికారుల మధ్య అవగాహన కుదిరింది. దీపావళి పండుగ తర్వాత ఈ సేవలు దరఖాస్తుదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, రహదారి భద్రత పెంపులో భాగంగా కొత్తగా డ్రైవింగ్ లైసెన్సు పొందే వారికి తెలంగాణ రవాణా శాఖ వీడియో వీక్షణ విధానం అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. రెండున్నర గంటల నిడివి ఉన్న ఈ వీడియోలను పూర్తిగా చూసిన తర్వాతే ట్రాక్ టెస్టుకు అనుమతి ఇస్తారు. ఈ విధానం వల్ల కంప్యూటర్ పరిజ్ఞానం లేనివారు, స్మార్ట్ ఫోన్ వాడకం తెలియని వారు లైసెన్సు పొందేందుకు వీడియో వీక్షణం ఇబ్బందికరంగా మారింది.దీనిని ఆసరాగా చేసుకొని కొందరు దళారులు ఉచితంగా ఆన్‌లైన్‌లో చూడాల్సిన వీడియోలకు లాగిన్ చార్జీల పేరుతో రూ. 500 నుంచి రూ.1,000 వరకు వసూలు చేస్తున్నారు. ఈ పరిస్థితిని నివారించేందుకు మీ-సేవ కేంద్రాల్లోనే వీడియో వీక్షణ సదుపాయం కల్పించాలని నిర్ణయించారు. డ్రైవింగ్ లైసెన్సు కోసం స్లాట్ బుక్ చేస్తున్న తరహాలోనే ఇకపై ఆన్‌లైన్ వీడియో వీక్షణ సేవలు కూడా అందించాలని రవాణా శాఖ మీ-సేవ అధికారులను కోరింది. దరఖాస్తు దారుడి నుంచి నామమాత్రపు రుసుము వసూలు చేసి వీడియో వీక్షణ సదుపాయం కల్పించాలని నిర్ణయించారు. ఇప్పటివరకు 12వేల మందికిపైగా ఈ వీడియోలను వీక్షించారు. వీడియో చివర్లో అధికారులు సేకరించే ఫీడ్ బ్యాక్‌లో భాగంగా 80మంది ఈ వీడియోలు ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పారు. విదేశీ డ్రైవింగ్ లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకొనే సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కూడా ఈ వీడియోలను వీక్షించాల్సిందే.



పోలీసింగ్‌లో తెలంగాణ
కొత్త చరిత్ర



ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్లు
సమాజానికి భద్రత, రక్షణ అనేవి పునాదుల వంటివి
పోలీసుల పిల్లల కోసం ప్రత్యేక స్కూల్

హైదరాబాద్, అక్టోబర్ 23(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ పోలీసు వ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలు, సామాజిక సమానత్వానికి ఇస్తున్న ప్రాధాన్యతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో జరిగిన లో ప్రసంగించిన ఆయన.. ట్రాఫిక్ పోలీసు విభాగంలో ట్రాన్స్‌జెండర్లనుగా నియమించిన దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని వెల్లడించారు. పోలీసింగ్‌లో కొత్త విధానాలు, ఆధునిక సాంకేతికతతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించడం కూడా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. మారుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా నిరంతరం కొనసాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్‌లో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పేర్లతో మూడు పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ప్రజా ఆస్తుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు వంటి విభాగాలు పనిచేస్తున్నాయని వివరించారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ సాధిస్తున్న పురోగతి, డ్రగ్స్ కట్టడికి ూా+ాజు చేపడుతున్న చర్యలు, బాధితులకు సైబర్ మోసాల్లో కోల్పోయిన డబ్బును తిరిగి ఇప్పించే ప్రయత్నాలను ప్రస్తావించారు. ఆహార కల్తీ, ఔషధాల నియంత్రణ కోస ు+ాూఖీజు విభాగాన్ని ప్రారంభించినట్లు కూడా పేర్కొన్నారు.

పోలీసు కుటుంబాలకు అండగా ప్రభుత్వం

పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తు ప్రభుత్వ ప్రాధాన్యతల్లో భాగమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పోలీసు సిబ్బంది పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హోంగార్డు నుంచి ణ+ా వరకు పోలీసు సిబ్బంది పిల్లలు ఈ పాఠశాలలో చదువుకునే అవకాశం ఉంటుందని వివరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు వారి హోదా, సర్వీసును బట్టి కనీసం రూ.1 కోటి నుంచి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు ుఇ--తీఖ్ఖు ప్రకటించినట్లు చెప్పారు. బాధిత కుటుంబాలకు గృహ నిర్మాణ స్థలాలు, అర్హులైన వారికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించే చర్యలను కూడా ప్రస్తావించారు.

దక్షిణ భారతదేశ భద్రతకు సమన్వయం కీలకం

ఒక రాష్ట్రం మాత్రమే ప్రయత్నిస్తే నేరాలను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల పోలీసు విభాగాలు, కేంద్ర దర్యాప్తు సంస్థల మధ్య మెరుగైన అవసరమని చెప్పారు. సరిహద్దులు దాటి జరిగే నేరాలను అడ్డుకునేందుకు పోలీస్ హెడ్‌క్వార్టర్స్ మధ్య సమన్వయం పెంచాలని, సాంకేతిక మౌలిక సదుపాయాలను పరస్పరం పంచుకోవాలని సూచించారు. తెలంగాణలోని వ్యవస్థను పొరుగు రాష్ట్రాలతో పంచుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. సమష్టి కృషితో సురక్షితమైన దక్షిణ భారతదేశాన్ని నిర్మించాలని పోలీసు ఉన్నతాధికారులకు పిలుపునిచ్చారు.

తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..
ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు..!

హైదరాబాద్, అక్టోబరు 23 (సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ ప్రభుత్వం ఇక నుంచి ఇంటి వద్దకే మీ సేవా, ఆధార్ సేవలు తీసుకువచ్చేందుకు సిద్ధమవుతోంది. అలాగే, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు ఇంటి వద్దే పొందే అవకాశం కల్పించనుంది. ఆధార్ నమోదు, వివరాల అప్‌డేట్ సేవలు కూడా ఇంటి వద్దకే తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మీ సేవా డోర్‌స్టెప్ ద్వారా డెలివరీకి తొలి నెలలోనే అపూర్వ స్పందన వచ్చింది. 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు 3,885 కాల్స్, 1100కు కాల్ చేసి లేదా మీ సేవా పోర్టల్ ద్వారా సేవలు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలుపుతున్నారు. క్యూల్లో నిలబడే అవసరం లేకుండా ఇంటి వద్దే సేవలు తీసుకువచ్చేలా కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం జఖ=ఙు పరిధిలోని ప్రాంతాల్లోనే డోర్‌స్టెప్ సేవలు ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. బుక్ చేసుకున్న సేవల ఆధారంగా నిర్దేశిత రుసుములు చెల్లించాలనే షరతును విధించనుంది. తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఈ సేవలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేస్తోంది.

పంప్‌హౌస్‌ల నిర్మాణంపై వేగం పెంచాలి

- డిండి, అచ్చంపేటకు నీటి కేటాయింపులపై ఫోకస్!
- తుమ్మిడిహెట్టిపై సీఎం కీలక ఆదేశాలు
- తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రతో చర్చలకు సన్నాహాలు
- డిండి, అచ్చంపేట ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు



హైదరాబాద్, అక్టోబర్ 23(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల పనులను ముందుకు తీసుకెళ్లడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిదృష్టి సారించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ(నిర్మాణ ప్రతిపాదనలతో పాటు డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలకు నీటి లభ్యత అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులకు సంబంధించిన సాంకేతిక నివేదికలు సిద్ధం చేయాలని, అవసరమైన ఏర్పాట్లలో వేగం పెంచాలని ఆదేశించారు.

తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రతో చర్చలకు సన్నాహాలు

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ అంశంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు. ఈ నెల 23 తర్వాత చర్చలకు పిలిచే అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి() సానుకూలంగా స్పందించినట్లు రేవంత్ రెడ్డి సమావేశంలో పేర్కొన్నట్లు సమాచారం.బ్యారేజీని 152 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకోవచ్చు? మహారాష్ట్ర పరిధిలో ముంపు ప్రభావం ఎంతవరకు ఉంటుంది? అనే అంశాలపై అధికారులు వివరాలు సమర్పించారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంతాలకు సాగునీటి ప్రయోజనాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు.ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీరుఅందించే లక్ష్యానికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే దిశగా అవసరమైన సాంకేతిక నివేదికలు, గతంలో ఢిల్లీలో జరిగిన సమావేశాలకు సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.

డిండి, అచ్చంపేట ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు

డిండి ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీల నీటిని, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసే అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ రెండు అవసరాల కోసం మొత్తం 0.6 టీఎంసీల నీటిని ఏదుల రిజర్వాయర్ వరకు అదనంగా తీసుకొచ్చేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. శ్రీశైలం, నార్లాపూర్ నుంచి నీటి తరలింపు సాధ్యాసాధ్యాలను పరిశీలించి, పాలమూరు ప్రాజెక్టు నీటి అవసరాలకు ఇబ్బంది కలగకుండా ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు.

పంప్‌హౌస్‌ల నిర్మాణంపై వేగం పెంచాలని ఆదేశం

నీటి తరలింపునకు అవసరమైన పంప్‌హౌస్‌లు, పంపులు, అనుబంధ వ్యవస్థల ఏర్పాటుపై తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. ప్రాజెక్టుల వారీగా నీటి అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, సాంకేతిక సాధ్యాసాధ్యాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు.పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డితో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి నుంచి డిండి, అచ్చంపేట వరకు కీలక ప్రాజెక్టులపై జరిగిన ఈ సమీక్షతో సాగునీటి ప్రణాళికలు, అంతర్రాష్ట్ర చర్చలు, నీటి తరలింపు ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు స్పష్టమవుతోంది.

గ్రాడ్యుయేట్ ఎన్నికలు.. సీపీఐతో కాంగ్రెస్ చర్చలు



హైదరాబాద్, అక్టోబర్ 23(సామాన్యుడి అస్త్రం)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల(నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు సీపీఐ నేతలతో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని సీపీఐ(రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఎన్నికల మద్దతు అంశంపై చర్చించారు.మ్యాప్‌లు చూడండి

సీపీఐ కార్యాలయంలో ఇరు పార్టీల నేతల భేటీ

పట్టభద్రుల ఎన్నికల్లో సీపీఐ మద్దతు పొందేందుకు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపారు. ఈ సమావేశానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి హాజరయ్యారు. సీపీఐ తరఫున రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జాతీయ కార్యవర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, చాడ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల మద్దతుపై చర్చలు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్ బోస్, ఈటీ నరసింహ, తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, కలవేని శంకర్, బాల నరసింహ తదితరులు కూడా సమావేశానికి హాజరయ్యారు. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ఆ పార్టీ నేతలు సీపీఐ నాయకులను కోరినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో వామపక్ష పార్టీ మద్దతు పొందేందుకు కాంగ్రెస్ నాయకత్వం ఈ సమావేశం నిర్వహించింది. సీపీఐ మద్దతుపై తదుపరి పరిణామాలు ఎలా ఉండనున్నాయి? ఇరు పార్టీల మధ్య చర్చలు ఎలాంటి రాజకీయ సమీకరణాలకు దారితీస్తాయి? అన్నది ఆసక్తికరంగా మారింది.

ఇందిరమ్మ టవర్ల నిర్మాణంపై
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్ల కోసం యుద్ధప్రాతిపదికన భూములు గుర్తించాలని ఆదేశం
మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం
ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి సూచన
లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసి పారదర్శకత పాటించాలని స్పష్టం
లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులు కల్పించనున్న సర్కార్



హైదరాబాద్, అక్టోబర్ 23(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రతిపాదించిన ఇందిరమ్మ టవర్ల నిర్మాణం కోసం యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో కలిసి 'క్యూర్' ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్యూర్ పరిధిలో మూడు దశల్లో మొత్తం లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మొదటి దశతో పాటు, రెండు, మూడవ దశలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.నగరంలోని పేదలకు వారి నివాస ప్రాంతాలకు, ఉపాధి మార్గాలకు సమీపంలోనే గృహ వసతి కల్పించాలనేదే ఇందిరమ్మ టవర్ల ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. పేదలను నగర శివార్లకు తరలించకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందే వారికి ఫ్లాట్‌పై పూర్తి యాజమాన్య హక్కులతో పాటు, అవిభాజ్య భూమి వాటాను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా అందజేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయని, కొన్ని ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రి గుర్తుచేశారు. లబ్ధిదారుల అర్హతలను నిశితంగా పరిశీలించిన తర్వాత బహిరంగ డ్రాల ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే లక్షలాది ఇళ్లను మంజూరు చేసిన ఇందిరమ్మ పథకంలో భాగంగా, పట్టణ ప్రాంత గృహ నిర్మాణానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

ఆరోగ్యంగా ఉన్నవాళ్ల చేతికి కూడా గ్లూకోజ్ ప్యాచ్‌లు..

ఆరోగ్యంగా ఉన్నవారూ ఆహారం, నిద్ర, ఒత్తిడి ప్రభావాలు తెలుసుకునేందుకు గ్లూకోజ్ ప్యాచ్‌లు
సీజీఎం పరికరం చర్మం కింద సెన్సర్‌తో చక్కెర స్థాయుల్లో మార్పులను ఎప్పటికప్పుడు గమనించే అవకాశం
భోజనం తర్వాత నడక, సమతుల ఆహారం చక్కెర స్థాయుల నియంత్రణకు తోడ్పాటు
ప్యాచ్‌లో చక్కెర పెరిగినంత మాత్రాన మధుమేహం ఉన్నట్లు కాదంటున్న నిపుణులు
మధుమేహ నిర్ధారణకు వైద్యులు సూచించే రక్త పరీక్షలే ముఖ్యం
ప్యాచ్‌ల వల్ల ఆందోళన, చర్మంపై ఇరిటేషన్, అదనపు ఖర్చు వంటి ఇబ్బందులు



జిమ్‌లో వ్యాయామం చేసేవాళ్ల చేతులపైనా.. ఆఫీసుల్లో పనిచేసేవాళ్ల చేతులపైనా.. కొందరి పైచేతికి చిన్న గుండ్రని ప్యాచ్ కనిపిస్తోందా? అది చూసి వారికి మధుమేహం ఉందేమో అనుకుంటున్నారా? అయితే మీరు పొరబడినట్లే! ఇప్పుడు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేనివాళ్లు కూడా ఈ ప్యాచ్‌లను వాడుతున్నారు. తాము తినే ఆహారం శరీరంపై ఎలాంటి ప్రభావం చూపుతోంది? నిద్ర, ఒత్తిడి వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఎలా మారుతున్నాయి? వంటి విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తే ఇందుకు కారణం. ఇంతకీ ఈ ప్యాచ్‌లు ఎలా పనిచేస్తాయి? వీటితో నిజంగా ఉపయోగం ఉందా? ఆరోగ్యంగా ఉన్నవాళ్లు వీటిని వాడటం అవసరమా?

అసలేంటీ గ్లూకోజ్ ప్యాచ్?

దీన్ని కంటిన్యూయస్ గ్లూకోజ్ మానిటర్ (సీజీఎం) అంటారు. చర్మం కింద చిన్న సెన్సర్‌ను అమర్చుతారు. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలకు సంబంధించిన మార్పులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తుంది. ఆ వివరాలు ఫోన్‌లోని యాప్‌లో కనిపిస్తాయి. వేలి నుంచి రక్తం తీసి పదేపదే పరీక్షించాల్సిన అవసరం లేకుండా రోజంతా చక్కెర స్థాయుల్లో వచ్చే మార్పులను గమనించవచ్చు.మధుమేహం ఉన్నవారికి ఈ పరికరం ఎంతో ఉపయోగకరం. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా లేదా ప్రమాదకరంగా తక్కువగా ఉన్నప్పుడు గుర్తించేందుకు సాయపడుతుంది. అయితే ఇప్పుడు ఈ సాంకేతికత ఆరోగ్యంగా ఉన్నవారికీ అందుబాటులోకి రావడంతో చాలామంది ఆసక్తితో వీటిని వాడుతున్నారు.

ఆరోగ్యంగా ఉన్నవాళ్లకు ఎందుకు?

ఆహారం ప్రభావం తెలుసుకోవడానికి: అన్నం తిన్నప్పుడు, స్వీట్లు తిన్నప్పుడు, పండ్ల రసం తాగినప్పుడు శరీరంలో చక్కెర స్థాయిలు ఎలా మారుతున్నాయో తెలుసుకోవాలనుకుంటారు. అదే ఆహారాన్ని ప్రొటీన్లు, పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే పదార్థాలతో కలిపి తింటే ఎలాంటి మార్పు వస్తుందో గమనిస్తారు.బద్ధకం ఎందుకో తెలుసుకోవడానికి: మధ్యాహ్నం భోజనం చేశాక నిద్రమత్తుగా అనిపించడం చాలామందికి అనుభవమే. ఇది చక్కెర స్థాయుల్లో మార్పుల వల్లేనా? అనే సందేహంతో కొందరు ఈ ప్యాచ్‌లను వాడుతున్నారు.బరువు తగ్గేందుకు: ఏ ఆహారం తిన్న తర్వాత చక్కెర స్థాయిలు ఎలా మారుతున్నాయో తెలుసుకుని తమ ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని కొందరు భావిస్తారు.వ్యాయామం, ఫిట్‌నెస్ కోసం: జిమ్‌కు వెళ్లేవాళ్లు, క్రీడాకారులు వ్యాయామానికి ముందు ఏం తినాలి? ఎప్పుడు తినాలి? ఆహారం వల్ల ఎనర్జీ లెవెల్స్‌లో ఎలాంటి మార్పులు వస్తున్నాయి? వంటి విషయాలను తెలుసుకోవడానికి వీటిని ఉపయోగిస్తున్నారు.కుటుంబంలో మధుమేహం ఉంటే: తల్లిదండ్రులు లేదా దగ్గరి బంధువులకు మధుమేహం ఉన్నవాళ్లు తమ శరీరం చక్కెరను ఎలా నియంత్రిస్తోందో తెలుసుకోవాలనుకుంటారు. అయితే మధుమేహం వచ్చే ప్రమాదాన్ని అంచనా వేయడానికి ప్యాచ్ ఒక్కటే సరిపోదు.నిద్ర, ఒత్తిడి ప్రభావం తెలుసుకోవడానికి: సరిగా నిద్రపోని రోజుల్లో లేదా ఒత్తిడికి గురైనప్పుడు చక్కెర స్థాయుల్లో మార్పులు రావచ్చు. వాటిని కూడా ఈ పరికరం ద్వారా గమనించవచ్చు.

ప్యాచ్ ద్వారా ఏం తెలుసుకోవచ్చు?

ఒకే ఆహారం తిన్నా ఇద్దరి శరీరాల్లో చక్కెర స్థాయిలు ఒకేలా మారకపోవచ్చు.

భోజనం తర్వాత కొద్దిసేపు నడవడం వల్ల చక్కెర స్థాయిలు పెరిగే తీరు కొంత తగ్గవచ్చు.కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారంతోపాటు ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, పీచుపదార్థాలు తీసుకోవడం వల్ల చక్కెర స్థాయిలు పెరిగే వేగం తగ్గవచ్చు.నిద్రలేమి, ఒత్తిడి కూడా చక్కెర స్థాయిలపై ప్రభావం చూపవచ్చు.అయితే వీటిని అందరికీ ఒకేలా వర్తించే నియమాలుగా భావించకూడదు. ఒక్కో వ్యక్తి శరీరం ఒక్కో విధంగా స్పందిస్తుంది. ప్యాచ్‌లో కనిపించే ప్రతి మార్పుకూ ఒకే కారణం ఉండకపోవచ్చు.

ఎవరికి ఉపయోగపడవచ్చు?

ప్రీడయాబెటిస్ ఉన్నవారు, మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్నవారు, గర్భధారణ సమయంలో చక్కెర స్థాయిలు పెరిగిన చరిత్ర ఉన్నవారు తమ ఆహారపు అలవాట్లను మార్చుకునే క్రమంలో వైద్యుల సలహాతో ఈ పరికరాన్ని ఉపయోగించవచ్చు. అధిక బరువు ఉన్నవారికి కూడా కొన్ని సందర్భాల్లో ఇది ఉపయోగపడవచ్చు.అయితే ప్రతి ఒక్కరూ నెలల తరబడి ప్యాచ్ ధరించాల్సిన అవసరం లేదు. కొన్ని వారాల పాటు వాడి ఆహారం, వ్యాయామం, నిద్రకు సంబంధించిన మార్పులను గమనించడం కొందరికి సరిపోవచ్చు. ఎంతకాలం వాడాలనేది వ్యక్తి అవసరాన్ని బట్టి నిర్ణయించుకోవాలి.మరోవైపు, ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని వారు, వైద్య పరీక్షల్లో చక్కెర స్థాయిలు సాధారణంగా ఉన్నవారు, ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి చిన్న విషయానికీ ఆందోళన చెందేవారు ప్యాచ్ వాడే ముందు ఆలోచించాలి. గతంలో ఆహారపు అలవాట్ల విషయంలో తీవ్రమైన ఆందోళన ఎదుర్కొన్నవారు కూడా జాగ్రత్తగా ఉండాలి.

ప్యాచ్ లేకుండానే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు!

రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండేందుకు ఖరీదైన పరికరాలే అవసరం లేదు. రోజువారీ అలవాట్లలో కొన్ని మార్పులు చేసుకున్నా మంచి ఫలితాలు పొందవచ్చు. భోజనంలో కూరగాయలు, పప్పులు, పీచుపదార్థాలు, ప్రొటీన్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అన్నం, ఇతర కార్బోహైడ్రేట్లు ఉన్న పదార్థాలను తగిన పరిమాణంలో తీసుకోవాలి. భోజనం తర్వాత వీలైతే పది నిమిషాల పాటు నడవాలి. ప్రతిరోజూ ఏడు నుంచి ఎనిమిది గంటలు నిద్రపోవడానికి ప్రయత్నించాలి. ఒత్తిడిని తగ్గించే అలవాట్లు పెంచుకోవాలి. చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, స్వీట్లు, శుద్ధి చేసిన పిండి పదార్థాలను పరిమితం చేయాలి. కుటుంబంలో మధుమేహం ఉన్నవారు, ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారు వైద్యుల సలహా మేరకు రక్తంలో చక్కెర పరీక్షలు చేయించుకోవాలి. ఆహారాన్ని చూసి భయపడకూడదు.

పాలతో రేబిస్ సోకుతుందా?



యూపీలో ఆవు మృతితో రేబిస్ కలకలం
చరణామృతం తాగిన సుమారు 450 మందికి టీకాలు
ఆవుకు రేబిస్ ఉన్నట్లు నిర్ధారణ కాలేదు
ఆవు పాలు ఇళ్లకు, దుకాణాలకు సరఫరా అయినట్లు సమాచారం
పాల ద్వారా రేబిస్ వ్యాప్తికి లేని శాస్త్రీయ ఆధారాలు

ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పుర్ జిల్లాలో ఓ ఆవు మృతితో రేబిస్ కలకలం రేగింది. ఆ ఆవు పాలతో తయారు చేసిన ప్రసాదం తాగిన రెండు గ్రామాలకు చెందిన సుమారు 450 మంది ముందు జాగ్రత్తగా రేబిస్ టీకాలు వేయించుకున్నారు. అయితే పాల ద్వారా రేబిస్ వ్యాపిస్తుందా? అనే సందేహాలు స్థానికుల్లో ఆందోళనకు కారణమయ్యాయి.మీడియా కథనాల ప్రకారం.. ఆవు ఒకటి రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడింది. పరిస్థితి విషమించడంతో యజమాని ప్రైవేటు పశు వైద్యులను సంప్రదించారు. వీధి కుక్క కరవడం వల్ల ఆవుకు రేబిస్ సోకి ఉండొచ్చని వారు అనుమానించినట్లు సమాచారం. అయితే ఆవుకు రేబిస్ ఉన్నట్లు నిర్ధారణ కాలేదు.ఆ ఆవు పాలను స్థానికంగా చరణామృతం అనే ప్రసాదం తయారీకి ఉపయోగించడంతో పాటు కొన్ని దుకాణాలు, ఇళ్లకు కూడా సరఫరా చేసినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఆ పాలను వినియోగించినవారు ఆందోళనకు గురయ్యారు. స్థానిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు తీసుకోవడంతో ఆరోగ్య శాఖ ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది.

పాలతో రేబిస్ వస్తుందా?

రేబిస్ అనేది ప్రాణాంతక వైరస్ వ్యాధి. సాధారణంగా రేబిస్ సోకిన జంతువు కరవడం ద్వారా ఇది మనుషులకు వ్యాపిస్తుంది. ఆ జంతువు లాలాజలం గాయాలపై పడినా, కళ్లు, ముక్కు, నోటి వంటి శ్లేష్మ పొరలకు తగిలినా ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంటుంది.అయితే రేబిస్ సోకిన జంతువు పాలు తాగడం వల్ల మనుషులకు ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారించే శాస్త్రీయ ఆధారాలు లేవని 'జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం' (ఎన్‌సీడీసీ) పేర్కొంది. పాలు, పాల ఉత్పత్తుల వినియోగం ద్వారా రేబిస్ వ్యాపించినట్లు ప్రయోగశాల లేదా వ్యాధి పరిశీలన ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అందువల్ల అలాంటి పాలను తాగినంత మాత్రాన రేబిస్ నివారణ టీకాలు అవసరమని చెప్పలేమని తెలిపింది.అయితే అనుమానిత జంతువు పాలు లేదా పాల ఉత్పత్తులను వినియోగించకుండా ఉండటమే మంచిది. జంతువు కరిచినా, లాలాజలం గాయానికి లేదా కళ్లకు, నోటికి తగిలినా వెంటనే వైద్యులను సంప్రదించాలి. రేబిస్ లక్షణాలు కనిపించే వరకు వేచి ఉండకూడదు.

సోషల్ మీడియాలో డాక్టర్ల ప్రచారానికి బ్రేక్..

రోగులు, సెలబ్రిటీలతో ప్రచారం చేయడం కుదరదు
నిరాధారమైన '100 శాతం నయం' వాదనలు నిషేధం
నకిలీ ఫాలోవర్లు, రేటింగులు పెంచుకోవడం తప్పు
ఏఐతో తప్పుడు రోగుల ప్రశంసలు సృష్టించడం కుదరదు
ఉల్లంఘనలకు రిజిస్ట్రేషన్ నిలిపివేత వరకు చర్యలు

దేశవ్యాప్తంగా వైద్యులు, ఆసుపత్రులు, వైద్య సంస్థలు చేపట్టే ప్రకటనలు, ప్రచార కార్యక్రమాలపై జాతీయ వైద్య కమిషన్ కఠిన నిబంధనలు విధించింది. వైద్య రంగంలో నైతిక విలువలను కాపాడటం, తప్పుదోవ పట్టించే ప్రకటనల నుంచి రోగులను రక్షించడం లక్ష్యంగా ఈ సమగ్ర మార్గదర్శకాలను అక్టోబర్ 6న జారీ చేసింది. ఈ నిబంధనలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా, వెబ్‌సైట్లు, ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా చేసే ప్రచారాలకు కూడా వర్తిస్తాయి.కొత్త నిబంధనల ప్రకారం, వైద్యులు లేదా ఆసుపత్రులు తమ సేవలను ప్రమోట్ చేసుకునేందుకు రోగుల టెస్టిమోనియల్స్ (అనుభవాలు), సెలబ్రిటీల సిఫార్సులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల ప్రచారాలు, చివరికి తమ ఉద్యోగుల అభిప్రాయాలను కూడా ఉపయోగించకూడదు. ప్రచార ఉద్దేశంతో రోగుల నుంచి ప్రత్యేకంగా రివ్యూలు సేకరించడంపై కూడా నిషేధం విధించారు. "నెం.1 స్పెషలిస్ట్", "బెస్ట్ డాక్టర్", "ప్రముఖ నిపుణులు" వంటి బిరుదులను ప్రకటనల్లో వాడాలంటే, అందుకు కచ్చితమైన, నిరూపించగల ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. అదేవిధంగా, "100% సక్సెస్", "గ్యారెంటీ క్యూర్", "అద్భుత చికిత్స", "నొప్పి లేని వైద్యం" వంటి వాగ్దానాలను సరైన శాస్త్రీయ ఆధారాలు లేకుండా ప్రచారం చేయకూడదని జాతీయ వైద్య కమిషన్ స్పష్టం చేసింది.

ఆకలేసినప్పుడు కడుపులో శబ్దాలు ఎందుకు?



కడుపులో గురగుర శబ్దానికి ఆకలి ఒక్కటే కారణం కాదంటున్న నిపుణులు
జీర్ణవ్యవస్థ కదలికలతో గ్యాస్, ద్రవాలు కదలడం వల్లే శబ్దాలు
కడుపు ఖాళీగా ఉన్నప్పుడు శబ్దాలు ఎక్కువగా వినిపించే అవకాశం
బీన్స్, వెల్లుల్లి, ఉల్లిపాయలు, యాపిల్స్‌తో గ్యాస్ పెరిగే ఛాన్స్
బరువు తగ్గడం, జ్వరం, నల్లటి మలం ఉంటే నిర్లక్ష్యం చేయొద్దు

నిశ్శబ్దంగా కూర్చున్నప్పుడు ఒక్కసారిగా కడుపులో గురగుర శబ్దం వస్తుంది. వెంటనే మనకు గుర్తొచ్చేది ఒక్కటే.. 'ఆకలేస్తోంది' అని! కానీ కడుపులో వచ్చే ఈ శబ్దానికి ఆకలి ఒక్కటే కారణం కాదు. 'ఇండియా టుడే' కథనంలో పేర్కొన్న ఆ వివరాలేంటో చూద్దాం..

కడుపు ఖాళీగా ఉంటే.. శబ్దం ఎందుకు?

తిన్న తర్వాత కూడా జీర్ణవ్యవస్థలో ఆహారం ముందుకు కదిలేలా పేగులు పనిచేస్తూనే ఉంటాయి. భోజనం మధ్యలో కడుపు ఖాళీగా ఉన్న సమయంలోనూ పేగుల్లో సంకోచాలు కొనసాగుతాయి. దీన్ని 'మైగ్రేటింగ్ మోటార్ కాంప్లెక్స్' (ఎంఎంసీ) అంటారు. ఈ కదలికల సమయంలో గ్యాస్, ద్రవాలు జీర్ణవ్యవస్థలో ముందుకు కదులుతాయి. అప్పుడు వచ్చే శబ్దాలనే మనం కడుపులో గురుగురగా వింటాం.

ఆకలికి.. ఈ శబ్దానికి సంబంధమేంటి?

కడుపులో ఆహారం ఉన్నప్పుడు లోపలి కదలికల శబ్దం అంతగా బయటకు వినిపించకపోవచ్చు. కడుపు ఖాళీగా ఉంటే ఈ శబ్దాలు మరింత స్పష్టంగా వినిపిస్తాయి. అందుకే ఆకలేసినప్పుడు కడుపు ఎక్కువగా శబ్దం చేస్తున్నట్టు అనిపిస్తుంది. అయితే కడుపు శబ్దం వస్తే తప్పనిసరిగా ఆకలిగా ఉన్నట్టు కాదు. తిన్న తర్వాత కూడా జీర్ణవ్యవస్థ కదలికల వల్ల ఇలాంటి శబ్దాలు రావచ్చు.


కొన్ని ఆహారాలతో శబ్దం మరింత ఎక్కువ!

భోజనం మధ్యలో నాలుగు నుంచి ఆరు గంటల వ్యవధి ఉండొచ్చని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ విశాల్ ఖురానా చెబుతున్నారు. అయితే ఆహారం జీర్ణం కావడానికి పట్టే సమయం ప్రతి ఒక్కరిలో ఒకేలా ఉండదు. కార్బొనేటెడ్ డ్రింక్స్, బీన్స్, వెల్లుల్లి, ఉల్లిపాయలు, యాపిల్స్ వంటి వాటితో గ్యాస్ పెరగొచ్చు. దీంతో పేగుల్లో గ్యాస్, ద్రవాలు కదిలే సమయంలో శబ్దాలు మరింత ఎక్కువగా వినిపించొచ్చు. కాబట్టి కొన్ని ఆహారాలు తిన్న తర్వాతే శబ్దాలు పెరుగుతున్నాయంటే వాటి ప్రభావం కూడా ఉండొచ్చు.

శబ్దంతో పాటు ఇవి ఉంటే జాగ్రత్త!

అప్పుడప్పుడు కడుపులో శబ్దాలు రావడం సాధారణమే. దానికి ప్రత్యేకంగా భయపడాల్సిన అవసరం లేదు. కానీ శబ్దాలు ఎక్కువకాలం కొనసాగుతూ కడుపునొప్పి, వికారం, వాంతులు ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. మలబద్ధకం, విరేచనాలు, కారణం తెలియకుండా బరువు తగ్గడం, జ్వరం వంటి లక్షణాలు కనిపించినా వైద్యుడిని సంప్రదించాలి. హిమోగ్లోబిన్ తగ్గడం లేదా నల్లటి మలం కనిపించడం కూడా హెచ్చరిక సంకేతాలే. అందుకే కడుపు గురగురను కేవలం ఆకలిగా భావించకుండా, ఇతర లక్షణాలు ఉన్నాయా లేదా గమనించడం ముఖ్యం.

మలబద్ధకంతో ఇబ్బందా?



మలబద్ధకం నివారణకు సహాయపడే ఐదు రకాల పానీయాలు
జీర్ణక్రియను ఉత్తేజపరిచే కాఫీ, గ్రీన్ టీలోని కెఫిన్
మానవ వ్యర్థాన్ని మృదువుగా చేసే ప్రూనే, యాపిల్ జ్యూస్‌లోని సార్బిటాల్
ఫైబర్, ప్రొబయోటిక్స్ ను అందించే చియా గింజలు, కెఫిర్ వంటివి
సమస్య తీవ్రంగా లేదా దీర్ఘకాలంగా ఉంటే వైద్యులను సంప్రదించడం బెటర్

మలబద్ధకం అనేది చాలామంది ఎదుర్కొనే ఒక సాధారణ సమస్యే కానీ, ఇబ్బందికరమైనది. కడుపు ఉబ్బరంగా అనిపించడం, కడుపులో భారంగా ఉండటం, అసౌకర్యం వంటి లక్షణాలు దీనికి సాధారణం. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు తగినంత నీరు తాగడం, పీచుపదార్థాలు (ఫైబర్) అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. అయితే, వీటితో పాటు కొన్ని రకాల పానీయాలు కూడా సహజంగా మలవిసర్జనను మెరుగుపరచడానికి సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.వైద్య నిపుణుల ప్రకారం ఈ ఐదు రకాల పానీయాలు కొంతమందిలో మంచి ఫలితాలను చూపిస్తాయి. అయితే, ఇవి అందరిపైనా ఒకేలా పనిచేయకపోవచ్చు. వీటిని తాత్కాలిక ఉపశమనానికి మాత్రమే వాడాలి. కొన్నింటిని దీర్ఘకాలంపాటు వాడటం మంచిది కాద

కొత్త ప్రాజెక్ట్‌పై ‘కాంతార’ బ్యూటీ రుక్మిణి ఎమోషనల్ పోస్ట్!

కన్నడ యువ నటి రుక్మిణి వసంత్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ముఖ్యంగా ‘కాంతార: చాప్టర్ 1’లో అవకాశం దక్కించుకున్న తర్వాత దక్షిణాది సినీ పరిశ్రమలో, ప్రత్యేకించి టాలీవుడ్‌లో ఆమెకు విపరీతమైన ఆదరణ పెరిగింది. ఈ క్రమంలోనే ఆమె తాజాగా ఒక కొత్త తెలుగు చిత్రానికి సంతకం చేసింది. ‘ఒకే ఒక జీవితం’ చిత్రంతో ఆకట్టుకున్న శ్రీ కార్తీక్ ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ, చిత్రబృందం ఒక చిన్న గ్లింప్స్‌ను కూడా విడుదల చేసింది.ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి రుక్మిణి వసంత్ సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగపూరితమైన పోస్ట్‌ను పంచుకుంది. “తొలిసారి కథ విన్నప్పటి నుంచే ఈ సినిమాపై మా బృందంలో ఎంతో ఉత్సాహం నెలకొంది. సెట్‌లోకి అడుగుపెట్టే ప్రతి క్షణం ఎంతో ఉత్కంఠగా అనిపించింది. ఈ సానుకూల వాతావరణం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. మొదటి రోజు నుంచే మాలో ఈ ఉత్సాహాన్ని నింపిన చిత్రబృందానికి కృతజ్ఞతలు. ఇలాంటి మరిన్ని అద్భుతమైన అనుభవాలు ఎదురుకావాలని ఆశిస్తున్నాను” అని ఆమె పేర్కొంది. ఈ సందర్భంగా షూటింగ్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా ఆమె షేర్ చేసింది.



ఖలిస్థాన్ పేరుతో బెదిరింపులు..




బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, ప్రముఖ గాయకుడు, నటుడు దిల్జిత్ దొసాంజ్‌లను లక్ష్యంగా చేసుకుని వచ్చిన ఓ బెదిరింపు ఈమెయిల్ ముంబైలో తీవ్ర కలకలం రేపింది. అమితాబ్ నివాసంపై గ్రెనేడ్ దాడికి, దిల్జిత్ సంగీత కచేరీలో ఆత్మాహుతి దాడికి పాల్పడతామంటూ ఆగంతకులు హెచ్చరించడంతో ముంబై పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు.’బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్’ (బీఎంసీ) కార్యాలయంతో పాటు ముంబై మేయర్ రీతూ తవ్దే కార్యాలయానికి ఈ బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. స్మిత్ జాన్సన్ అనే పేరుతో పంపిన ఈ మెయిల్‌కు ఖలిస్థాన్ అనే పదాన్ని సబ్జెక్టుగా పెట్టారు.

జనాలతో కలవాలని ఉంటుంది.. కానీ నాకు ఆ స్కిల్స్ లేవు

బాలీవుడ్ విలక్షణ నటుడు అక్షయ్ ఖన్నా ప్రతిభావంతుడిగా గుర్తింపు పొందినప్పటికీ, వ్యక్తిగత జీవితంలో మాత్రం అందరికీ దూరంగా, ఒంటరిగా ఉంటాడనే అభిప్రాయం ఉంది. ఆయన సోషల్ మీడియాలో చురుగ్గా ఉండడు, అలాగే సినిమా ప్రమోషన్లలో కూడా అరుదుగా కనిపిస్తాడు. అయితే, తాను కావాలని అంతర్ముఖుడిగా (ఇంట్రావర్ట్) ఉండనని, ఒక రకమైన ఇబ్బందికర పరిస్థితుల వల్లే అలా ప్రవర్తిస్తానని గతంలో అక్షయ్ ఖన్నా వెల్లడించిన విషయాలు ప్రస్తుతం మళ్లీ చర్చనీయాంశమయ్యాయి.కొన్నేళ్ల క్రితం సిమి గరేవాల్ నిర్వహించిన ‘రౌండేవు విత్ సిమి గరేవాల్’ టాక్ షోలో అక్షయ్ ఈ ఆసక్తికర అంశాలను పంచుకున్నాడు. “మీ చుట్టూ మీరే గోడలు నిర్మించుకుంటారు,



వారణాసి తర్వాత రాజమౌళి హాలీవుడ్ సినిమా!



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ‘ఆర్ఆర్ఆర్’ చిత్రం తర్వాత తనకు హాలీవుడ్ నుంచి పలు ఆఫర్లు వచ్చాయని, అక్కడ కనీసం ఒక్క చిత్రానికైనా దర్శకత్వం వహించాలన్నది తన ఆకాంక్ష అని ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి వెల్లడించారు. బ్రెజిల్‌లో నిర్వహించిన 50వ సావో పాలో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.”హాలీవుడ్ నుంచి నాకు అనేక ఆఫర్లు వచ్చాయి. వారి పనితీరు, నిర్మాణ శైలి అత్యద్భుతంగా ఉంటాయి. అక్కడ నేను నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది, అందుకే అక్కడ కనీసం ఒక్క సినిమా అయినా చేయాలనుకుంటున్నాను” అని రాజమౌళి వివరించారు. ఆర్ఆర్ఆర్ విడుదలైన తర్వాత ఈ ఆఫర్లు వచ్చాయని, అయితే అప్పటికే తన తదుపరి చిత్రం ‘వారణాసి’ ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు.

‘418’ - మూవీ రివ్యూ!



చైత్ర జె ఆచార్ .. ఓటీటీ ప్రేక్షకులకు ఈ పేరు సుపరిచితమే. నటిగా ఆమెకి మంచి పేరు ఉంది. ఆమె ప్రధానమైన పాత్రను పోషించిన సినిమానే ‘418’. హారర్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన సినిమా ఇది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాకి సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. మైత్రీ మూవీ మేకర్స్ వారు ఈ సినిమాను విడుదల చేయడం మరో విశేషం. కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ రోజునే థియేటర్లకు వచ్చింది. అది ఊరికి దూరంగా .. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఒక మెడికల్ కాలేజీ. దాదాపు 15 ఏళ్లుగా మూతబడి ఉన్న ఆ కాలేజ్ ను ఆ ఏడాదే తిరిగి ఓపెన్ చేస్తారు. ఆ కాలేజ్ కి సంబంధించిన బాయ్స్ హాస్టల్ నాలుగు అంతస్తులను కలిగి ఉంటుంది. నాలుగో అంతస్తుకి చెందిన రూమ్ నెంబర్ 418 వైపు వెళ్లొద్దని వార్డెన్ అందరినీ హెచ్చరిస్తూ ఉంటాడు. ఆ మెడికల్ కాలేజ్ లోనే చేరతాడు వివేక్ (సూర్య రాజ్). ఎన్నో రకాల జాగ్రత్తలు చెప్పిమరీ పేరెంట్స్ అతనిని ఆ కాలేజ్ లో జాయిన్ చేసి వెళతారు. సాధారణంగా హాస్టల్ బిల్డింగ్స్ లోకి మందు .. సిగరెట్టు వంటివి తీసుకురాకూడదనే నిబంధనలు కనిపిస్తూ ఉంటాయి. ఈ హాస్టల్లో మాత్రం అమ్మాయిలను ఎలాంటి పరిస్థితులలో తీసుకురాకూడదనే ఒక నిబంధన ఉంటుంది. అమ్మాయిలను ఆ హాస్టల్ గేటు దాటి లోపలి రాకూడదని చెప్పడానికీ .. 418 రూమ్ వైపుకు వెళ్లకూడదనే హెచ్చరించడానికి వెనుక ఏదో బలమైన కారణం ఉందని వివేక్ భావిస్తాడు. ఆ రూమ్ లో ఏదో జరిగిందనే అనుమానం అతనిలో పెరుగుతూ పోతుంది.ఆ రూమ్ పై దృష్టి పెట్టిన దగ్గర నుంచి వివేక్ కి భయంకరమైన అనుభవాలు ఎదురవుతూ ఉంటాయి. దాంతో అతను ఆ రూమ్ కి దూరంగా ఉంటూ, రహస్యంగా పరిశోధన చేయడం మొదలుపెడతాడు. ‘దేవిక’ అనే ప్రేతాత్మ ఆ రూమ్ లో ఉందనీ .. ఆ రూమ్ లోకి అడుగుపెట్టినవారిని అది బలి తీసుకుంటుందని వివేక్ తెలుసుకుంటాడు. అదే సమయంలో తన ఫ్రెండ్స్ తో ఛాలెంజ్ చేసి, బాయ్స్ హాస్టల్ లోకి అడుగుపెడుతుంది సాయేషా (ప్రీతీ పగడాల). అప్పుడు ఏం జరుగుతుంది? దేవిక ఎవరు? ఆమె నేపథ్యం ఏమిటి? ఎందుకు ఆమె ప్రేతాత్మగా మారింది? అనేది మిగతా కథ.హారర్ కథలలో ఒక లక్షణం కనిపిస్తూ ఉంటుంది. అవి ఒక పాడుబడిన బంగ్లాకి .. తోట బంగళాకి పరిమితమవుతూ ఉంటాయి. ఒక రకంగా దీనికి కారణం బడ్జెట్ అనే అనుకోవలసి ఉంటుంది.

ప్రభాస్‌పై జపాన్ అభిమానుల ప్రేమ..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ శుక్రవారం (అక్టోబర్ 23) 47వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా, విదేశాల్లోనూ అభిమానులు ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద అర్ధరాత్రి నుంచే ఫ్యాన్స్ కోలాహలం మొదలైంది. అదే సమయంలో జపాన్‌లోని అభిమానులు కూడా ప్రత్యేకంగా వేడుకలు జరిపి తమ ప్రేమను చాటుకున్నారు.అర్ధరాత్రి 12 గంటలు కాగానే, హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ప్రభాస్ ఇంటి ముందు పెద్ద సంఖ్యలో అభిమానులు గుమిగూడారు. ప్రభాస్ ఫొటోలతో ఉన్న జెండాలు, పోస్టర్లతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. కొందరు అభిమానులు లారీపై నిలబడి జెండాలు ఊపుతూ, కేకలు వేస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలో అభిమానులు టపాసులు కాలుస్తూ, బైక్ ఇంజిన్లను రయ్ మనిపిస్తూ విన్యాత్మంగా తమ అభిమానాన్ని ప్రదర్శించారు. దేశవ్యాప్తంగా పలుచోట్ల ఇలాంటి వేడుకలే జరిగాయి.ప్రభాస్ క్రేజ్ కేవలం దేశానికే పరిమితం కాలేదని జపాన్‌లో జరిగిన వేడుకలు నిరూపించాయి. అక్కడి అభిమానులు ఒకచోట చేరి ఆయన పుట్టినరోజును ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. నలుపు, బంగారు వర్ణం దుస్తులు ధరించి, కేక్ కట్ చేసి, బెలూన్లు, స్ట్రీమర్లతో అలంకరించిన గదిలో సంబరాలు చేసుకున్నారు. ప్రభాస్ సినిమాలకు సంబంధించిన టీ-షర్టులు ధరించి పుట్టినరోజు పాట పాడారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.